# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, ఫిబ్రవరి 5, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## టీఎస్పీఎస్సీ కార్యదర్శి బదిలీ

- అనితారామచంద్రన్ స్థానంలో నవీన్ నికోలస్‌కు బాధ్యతలు
- పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ




**హైదరాబాద్:** టీఎస్పీఎస్సీ కార్యదర్శి అనితారామచంద్రన్ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆమెస్థానంలో ఎస్సీ, ఎస్టీ గురుకుల సొసైటీ కార్యదర్శి నవీన్‌నికోలస్‌ను నియమించారు. వీరితోపాటు పలు వురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆది వారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. మత్స్యశాఖ డైరెక్టర్‌గా ఉన్న లచ్చిరాంభూక్యను ప్రభుత్వం బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తూ కేంద్ర సర్వీసులకు తిప్పి పంపించింది. వ్యవసాయ - మిగతా 2వ పేజీలో

# నీటి పాపాలు కేసీఆర్‌వే

- ఆయన పాలనలోనే తెలంగాణకు తీవ్ర అన్యాయం
- జలాలపై హక్కులను ఏపీకి ధారాదత్తం చేశారు
- కృష్ణా ప్రాజెక్టుల అప్పగింతకు అంగీకరించింది భారాసనే
- మేం ఒప్పుకోకున్నా మాపై అభాండాలు వేస్తున్నారు
- జగన్ జలదోపిడీకి కేసీఆర్ సహకారం
- అసెంబ్లీ సమావేశాల్లో సాగునీటిపై శ్వేతపత్రం
- చర్చకు రండి.. ద్రోహం ఎవరిదో అక్కడే తేల్చుదాం
- కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్



2022 మే 27న జరిగిన 16వ కృష్ణాబోర్డు సమావేశం ఎజెండాలోని 16.7వ అంశం కింద ప్రాజెక్టు కాంపొనెంట్‌లను అప్పగించడానికి అభ్యంతరం లేదని చెప్పారు. 2023 మే 19న 17వ కృష్ణాబోర్డు సమావేశంలోనూ ప్రాజెక్టులను అప్పగిస్తామని అంగీకరించారు. 2023-24 రాష్ట్ర బడ్జెట్‌లో శ్రీశైలం, నాగార్జునసాగర్ కాంపొనెంట్లతోపాటు గోదావరి బేసిన్‌లో పెద్దవాగును అప్పగించడానికి అంగీకరించినట్లు స్పష్టంగా పేర్కొన్నారు. సీడ్‌మనీ కింద ఒక్కో బోర్డుకు రూ.200 కోట్ల చొప్పున కేటాయించాలని బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఈ మొత్తం వ్యవహారంలో మామాఅల్లుళ్లు కేసీఆర్, హరీశ్‌రావు ఉన్నారు. - రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:** 'కేసీఆర్ పాలించిన తొమ్మి దిన్నరేళ్ల కాలంలోనే కృష్ణా జలాల్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరి గింది. కేంద్రానికి, ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వానికి ఆయన సర్కారు పూర్తిగా లొంగి పోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఉన్న 811 టీఎంసీల్లో ఆంధ్రప్రదేశ్ 512, తెలంగాణకు 299 టీఎంసీలు మాత్రమే వినియోగించుకునేలా 2015 లోనే కేంద్రం వద్ద కేసీఆర్ ఒప్పందం చేసుకున్నారు. తెలంగాణ నీటిహక్కుల ను శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌కు ధారాద త్తం చేసిన ఘనుడు కేసీఆర్' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. సాగునీటి రంగంపై అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. రోజుకు ఎనిమిది టీఎంసీల నీటిని తీసుకొనేలా ఆంధ్రప్రదేశ్ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ప్రగతిభవన్‌లోనే అంగీకారం కుదిరిందని, జగన్ జలదో పిడీకి కారణం కేసీఆర్ అని ఆరోపిం చారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజె క్టులను కృష్ణా నదీ యాజమాన్యబోర్డుకు అప్పగించడం వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం వాటిల్లిందని భారాస ఆరోపణలు చేసిన నేపథ్యంలో నీటిపారుదల, అటవీ శాఖల మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండా సురేఖతో - మిగతా 2వ పేజీలో

# చర్చ పెట్టు.. సమాధానమిస్తాం

- ప్రాజెక్టులపై సీఎం రేవంత్ సవాల్‌కు హరీశ్ ప్రతిసవాల్
- పోతిరెడ్డిపాడుపై అసెంబ్లీలో గట్టిగా పోరాడింది మేమే..
- కేంద్రం ఎంత ఒత్తిడి తెచ్చినా మేం ప్రాజెక్టులు అప్పగించలేదు
- మేం కాంగ్రెస్‌లా తప్పించుకోబోం.. ధైర్యంగా చర్చకు వస్తాం
- ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించేలా విభజన చట్టంలో పెట్టింది కాంగ్రెస్ కాదా?



**వనస్థలిపురం (హైదరాబాద్), సంగారెడ్డి:** సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర విషయం లేదు గనకనే ప్రాజెక్టుల విషయంలో సీఎం కేసీఆర్‌పై, బీఆర్ ఎస్‌పై విషం చిమ్ముతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ అంశంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన సవాల్‌కు ప్రతిసవాల్ చేశారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చపెట్టాలని.. దిమ్మతిరిగే సమాధానం చెప్తా మని పేర్కొన్నారు. గతంలో తాము అసెంబ్లీలో చర్చ పెడితే ప్రిపేర్ కాలేదంటూ కాంగ్రెస్ తప్పించుకుందని.. ఇప్పుడు తాము అలా చేయ కుండా ధైర్యంగా చర్చకు వస్తామని చెప్పారు. గత పదేళ్లలో కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా తాము రాష్ట్ర ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించలేదని స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని హస్తినాపురంలో, సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాల్లో హరీశ్‌రావు మాట్లాడారు. సీఎం రేవంత్‌కు ఆలోచన లేక, అర్థంకాక ఆగమాగమై మాట్లాడుతున్నారని, రాష్ట్రానికి నీటి సమస్యను తీసుకువస్తున్నారని ఆరోపించారు.

**విభజన బిల్లులో పెట్టిందెవరు?**

"రాష్ట్ర విభజన సమయంలో.. ప్రాజెక్టులను కేంద్రానికి అప్పజెప్పాలని బిల్లు - 2వ పేజీలో

## ఉచిత విద్యుత్తు.. రూ. 500కే గ్యాస్

- పట్టాలెక్కనున్న మరో రెండు హామీలు.. అసెంబ్లీలో ప్రకటన!
- 10న బడ్జెట్.. 8 నుంచి సభ
- వాహన రిజిస్ట్రేషన్ టీఎస్ నుంచి టీజీగా మార్పు
- అధికార గీతంగా అందెశ్రీ 'జయ జయహే తెలంగాణ'
- త్వరలో బీసీ కులగణన‌బీ 65 ఐటీఐల్లో నైపుణ్య శిక్షణ
- రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నిర్ణయాలు

2 లో

## 'పద్మశ్రీ' గ్రహీతలకు రూ.25 లక్షల నజరానా

- ప్రతి నెలా రూ.25 వేల పింఛను: సీఎం రేవంత్‌రెడ్డి
- వెంకయ్యనాయుడు, చిరంజీవి సహా అవార్డులకు ఎంపికైన వారికి సత్కారం

2 లో

## నల్లగొండలో గులాబీ సభ

- త్వరలో 2లక్షల మందితో నిర్వహించేందుకు సన్నాహాలు
- కేఆర్ఎంబీ వాస్తవాల వివరణే టార్గెట్.. సభలో శ్వేతపత్రాలు రిలీజ్

**హైదరాబాద్:** త్వరలో నల్లగొండలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు బీఆర్ఎస్ సన్నద్ధమవుతోంది. దాదాపు రెండులక్షల మందితో సభ ఏర్పాటు చేసి, కేఆర్ఎంబీ వాస్తవాలను ప్రజలకు వివరించనుంది. సభావేదిక నుంచే పార్టీ అధినేత కేసీఆర్ శ్వేతపత్రాలు రిలీజ్ చేయాలని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ విస్తృతంగా ప్రచారం చేయాలని భావిస్తోంది. ప్రజాక్షేత్రంలోనే కాంగ్రెస్ వైఫల్యాలను వివరించి.. ఇంటింటికీ పార్టీ శ్రేణులు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసేలా ప్రణాళికలు సిద్ధం - మిగతా 2వ పేజీలో

## తప్పు.. మీదంటే మీదే

### విద్యాశాఖలో ఇద్దరు అధికారుల మధ్య వాగ్వాదం!

### డిప్యుటేషన్లపై ఆరా తీసిన సీఎంఓ

**హైదరాబాద్:** విద్యాశాఖలో డిప్యుటేషన్ల వ్యహారం చిచ్చురేపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి కార్యాలయం రంగంలోకి దిగింది. సమగ్ర వివరాలు అందించా లంటూ ఉన్నతాధికారులను ఆదేశిం చింది. ఇదే సమయంలో ఇష్టానుసారం గా డిప్యుటేషన్లు ఇస్తున్నారంఊ ఉపాధ్యా య సంఘాల నేతలు కూడా మండిపడు తున్నాయి. సీఎంకు ఫిర్యాదు చేసేందు కు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే పలు సంఘాల నేతలు వ్యవహారంపై సీఎం కార్యాలయానికి ఫిర్యాదులు పంపారు. సాధారణ బదిలీలు చేపట్ట కుండా, అయినవారు, ముడుపులు ఇచ్చిన వారి ని కోరుకున్న ప్రాంతానికి పంపుతున్నా రని సంఘ నేతలు ఆరోపిస్తు న్నారు.

**కొత్త వివాదానికి దారి తీస్తున్న డిప్యుటేషన్లు:** టీచర్ల డిప్యుటేషన్ అంశం అధికారుల మధ్య కొత్త వివాదానికి దారి తీస్తోంది. విద్యాశాఖలో ఉన్నతాధి కారులు కొంతమంది ఈ తంతుతో తమకు సంబంధమే లేదని చెబుతు న్నారు. తాను వ్యతిరేకించినా డిప్యుటే షన్ ఆర్డర్ ఎలా వచ్చిందో తెలియదని ఓ అధికారిణి తెలిపారు. కీలకమైన బాధ్యతల్లో ఉన్నా, ప్రేక్షక పాత్ర పోషిం చాల్సి వస్తోందని ఆమె నిస్సహాయత వ్యక్తం చేశారు. ఇదిలా ఉంటే, విద్యా శాఖ ఉన్నతాధికారి మాత్రం ఈ వాదనతో ఏకీభవించడం లేదు. ఫైల్ సంబంధిత అధికారిణి ద్వారానే తనకు వస్తుందని, ఆమెకు తెలియకుండా ఎలా ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. మానవత కోణంలో బదిలీలు చేస్తున్న విషయాన్ని ఆమె ఎందుకు పక్కదారి పట్టిస్తున్నారో తెలియడం లేదని విద్యాశాఖ ఉన్నతా ధికారి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇద్దరి మధ్య వాగ్వా దం కూడా జరిగినట్టు విద్యాశాఖ వర్గాల సమాచారం. పరస్పరం సీఎంఓ కు ఫిర్యాదులు చేసుకుంటున్న వైనం - మిగతా 2వ పేజీలో

## చీకటి ఉంటేనే కదా వెలుగు విలువ తెలుస్తుంది: కేటీఆర్



**ఉప్పల్:** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ సీరియస్ కామెంట్స్ చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్‌ను మడతపెట్టి కొట్టుడే అంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. అలాగే, ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి కూడా మంచికే జరిగిందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాగా, కేటీఆర్ ఈరోజు ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ సమావేశంలో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'ఉప్పల్‌లో జోష్ చూస్తుంటే బీఆర్ఎస్ అధికారంలో ఉందా? అనే ఫీలింగ్ వస్తోంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో? మాల్కాజ్‌గిరిలో గెలుపు మనదే. కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు ప్రజలకు అర్థమ య్యాయి. కాంగ్రెస్ హామీలను నమ్మి ప్రజలు మోసపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల సర్కార్ అని, చేతల ప్రభుత్వం కాదని తెలుసుకున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేయకపోతే బొంద పెట్టుడే. రేవంత్ రెడ్డి మాట్లాడే భాషను చూసి జనం అస హ్యించుకుంటున్నారు. చిన్న, పెద్దా తేడా లేకుండా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నాడు. రేవంత్‌లాగా మేము కూడా తిట్టగలం. కానీ, మాకు సభ్యత ఉంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మన మంచికే వచ్చాయి అనుకుంటున్నాను. చీకటి ఉంటేనే వెలు గు విలువ తెలుస్తోంది. ఇలా అయినా కాంగ్రెస్ పాలన గురించి ప్రజలకు తెలుస్తోంది' అంటూ వ్యాఖ్యలు చేశారు.




## వరికి రూ. 500 బోనస్

### వచ్చే వానాకాలం సీజన్ నుంచే అమలు: తుమ్మల

**హైదరాబాద్:** వచ్చే వానాకాలం సీజన్‌లో పండించే వరికి రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. జూన్‌లో నిర్వహించే 'గ్లోబల్ రైస్ సమ్మిట్' బ్రోచర్ ఆవిష్కరణ సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమ్మిట్ నిర్వాహకులు డాక్టర్ జానయ్య, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, కమిషనర్ గోపి, విత్తన ధ్రువీకరణ సంస్థ డైరెక్టర్ డాక్టర్ కేశవులు, మార్కెటింగ్ శాఖ డైరెక్టర్ లక్ష్మీబాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతులు

- మిగతా 2వ పేజీలో

## ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించేది లేదు

### సభలో అన్ని విషయాలూ చర్చిస్తాం: ఉత్తమ్

**హైదరాబాద్:** నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కృష్ణా బోర్డుకు అప్పగించేది లేదని రాష్ట్ర నీటి పారు దలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రాజెక్టుల అప్పగింత అంటూ భారాస నాయకు లు కేటీఆర్, హరీశ్‌రావు ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు. కృష్ణా జలాల అంశానికి సంబంధించి శాసనసభలో అన్ని విషయాలపై చర్చిస్తామన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్వహించిన విలేకరుల సమావేశం అనంతరం మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై పలు ఆరోపణలు చేశారు. 'గత తొమ్మిదిన్నరేళ్లలో తెలం గాణకు జరిగిన అన్యాయం ఉమ్మడి ఏపీలోనూ జరగ లేదు. రైతులు, ప్రజలు ఈ విషయాలను గమనించాలని కోరుతున్నాం. రాయలసీమ ఎత్తిపోతల నిర్మాణంపై చర్చించేందుకు రావాలంటూ 2020 ఆగస్టు 5న కేంద్ర

- మిగతా 2వ పేజీలో

## వీళ్లు ఔట్.. వాళ్లు ఇన్

- ఆదివారం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బిహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- రాంచీ వెళ్లిపోయిన జార?ండ్ ఎమ్మెల్యేలు
- హైదరాబాద్‌కు చేరుకున్న బిహార్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు..
- ఆ రాష్ట్రంలో బలపరీక్ష రోజు వరకు ఇక్కడే 20 మంది మకాం



**హైదరాబాద్:** జార?ండ్ రాజకీయం అయిపోగానే తెలంగాణలో బిహార్ రాజకీయం ప్రారంభమ యింది. 3 రోజుల క్రితం రాంచీ నుంచి వచ్చిన జేఎంఎం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 38 మంది ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లిపోగానే, బిహార్‌కు చెందిన 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు చేరుకున్నారు. జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సొరేన్‌ను ఈడీ అరెస్టు చేసిన నేపథ్యంలో ఆయన స్థానంలో చంపయీ సొరేన్ కొత్త ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. చంపయీ సొరేన్ బలని రూపణకు సోమ వారం వరకు గడువు ఉండడంతో జేఎంఎం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలను హైదరాబాద్ శివార్లలోని శామీర్‌పేటలో ఉన్న ఓ రిసార్టుకు తీసు కువచ్చారు. శుక్ర, శని,ఆదివారం ఉదయం వరకు అక్కడే ఉన్న జార?ండ్ ఎమ్మెల్యేలు సాయంత్రం శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో రాంచీకి వెళ్లిపోయారు. వారు అటు వెళ్లిపోగానే బిహార్‌కు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పట్నా నుంచి హైదరాబాద్‌కు చేరుకు న్నారు. సాయంత్రం 5 గంటలకు - మిగతా 2వ పేజీలో

## పంట ఎండుతోందని.. రైతులే గేట్లు ఎత్తారు

- పాలేరు జలాశయం నుంచి నీటి విడుదల
- అధికారులు, పోలీసులతో వాగ్వాదం
- చర్చల అనంతరం ఎట్టకేలకు గేట్ల మూత



**కూసుమంచి:** పంటలు ఎండిపోతున్నాయన్న ఆందోళనతో రైతులే గేట్లెత్తి నీటిని విడుదల చేసిన ఘటన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయం వద్ద ఆదివారం చోటు చేసు కుంది. యాసంగి సీజన్‌లో పాలేరు - 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, ఫిబ్రవరి 5, 2024

# టీఎస్పీఎస్సీ కార్యదర్శి బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

శాఖ డైరెక్టర్‌గా ఉన్న బి.గోపికి ఫిషరీస్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. హైదరాబాద్ జిల్లా చీఫ్ రేషనింగ్ అధికారి బి.బాలమాయాదేవి బీసీ సంక్షేమ శాఖ కమిషనర్‌గా, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావును రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల శాఖ కమిషనర్, ఎక్స్ ఆఫీషియో సెక్రటరీగాను సమాచార, ప్రజా సంబంధాల శాఖ కమిషనర్, ఎక్స్ అఫీషియో సెక్రటరీ కె. అశోక్‌రెడ్డిని ఉద్యానవనశాఖ డైరెక్టర్‌గా క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ ఎ.నిర్మలకాంతి వెస్లీని స్త్రీ, శిశు, వయోజనుల సంక్షేమ శాఖకు బదిలీ చేస్తూ, ఆమెకే ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండీ పోస్టును సైతం ప్రభుత్వం అప్పగించింది. హైదరాబాద్ జూ పార్క్ డైరెక్టర్‌గా ఉన్న వివిఎస్ఎన్‌వి. ప్రసాద్‌కు పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ నియమించింది. వెయిటింగ్‌లో ఇద్దరిలో సీతాలక్ష్మిని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ, తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ సొసైటీ ల కార్యదర్శిగాను, జి.ఫణీంద్రరెడ్డికి హైదరాబాద్ జిల్లా రేషనింగ్ అధికారిగా బదిలీ చేసింది.

# నల్లగొండలో గులాబీ సభ

(మొదటి పేజీ తరువాయి)

చేస్తోంది. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నల్లగొండ నుంచి పార్లమెంట్ ఎన్నికలకు శంఖారావం పూరించాలని అనుకుంటోంది. 2018 ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు గెలుచుకున్నా, 2023లో జరిగిన ఎన్నికల్లో సూర్యాపేట మినహా అన్నిచోట్ల బీఆర్ఎస్ ఓటమిని చవిచూసింది. దీంతో తిరిగి కేడర్‌లో పునరుత్తేజం నింపేలా ప్రణాళికలు రూపొందిస్తున్నది. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డుకు అప్పగిస్తే తెలంగాణకు ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు జరిగే అన్యాయాన్ని వివరించేందుకు సిద్ధమవుతోంది. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్లలో కృష్ణాజలాలపై సాగించిన పోరాటాన్ని సభావేదికగా ప్రజలకు వివరించాలని పార్టీ అధిష్టానం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు కేఆర్ఎంబీతో ఎన్నిసార్లు సమావేశమైంది, సమావేశంలో చర్చించిన అంశాలను సభావేదిక నుంచే శ్వేతపత్రాలు రిలీజ్ చేయాలని కేసీఆర్ భావిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. విభజన చట్టంలోని అంశాలతోపాటు ముఖ్యంగా నీటి వాటాలపై బీఆర్ఎస్ కొట్లాడిన తీరును ప్రజలకు వివరించి వారిని, చైతన్యపర్చాలని చూస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టును కేఆర్ఎంబీకి అప్పగిస్తే జరిగే నష్టాన్ని ప్రముఖంగా వివరించనుంది. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 2లక్షల రుణమాఫీ, వరికి 500రూపాయల బోనస్ హామీలను ఎండగట్టనున్నట్టు తెలిసింది. సాగర్ ఎడమకాల్వకు నీటి విడుదల చేయకపోవడం, చివరి ఆయకట్టు రైతులు వేసిన పంట పొలాలు ఎండిపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం వంటి అంశాలతోపాటు గత బీఆర్ఎస్ సాగునీటి విడుదలకు తీసుకున్న చర్యలు, రైతుల కోసం పాటుపడిన తీరును కేసీఆర్ వివరించేందుకు సిద్ధమవుతున్నారు. అసెంబ్లీ సమావేశాల తర్వాతే నల్లగొండ సభ జరిపేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# తప్పు.. మీదంటే మీదే

(మొదటి పేజీ తరువాయి)

విద్యాశాఖలో చర్చనీయాంశమైంది.

**రంగంలోకి మధ్యవర్తులు:** తీవ్ర విమర్శలు వస్తున్నా డిప్యుటేషన్ వ్యవహారం ఆగడం లేదు. ఆసిఫాబాద్ నుంచి మంచిర్యాలకు గత నెల 11వ తేదీన ఓ టీచర్‌ను డిప్యుటేషన్ ఇస్తూ ఇచ్చిన ఉత్తర్వులు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఇవే కాకుండా మరికొన్ని డిప్యుటేషన్లు ఇవ్వడానికి రంగం సిద్ధమైందని ఉపాధ్యాయవర్గాల్లో చర్చ జరుగుతోంది. డిప్యుటేషన్ల బేరసారాలు పలు జిల్లాల్లో జోరుగా సాగుతున్నాయని టీచర్లు అంటున్నారు. అనారోగ్య సర్టిఫికెట్లు సృష్టించి మరీ డిప్యుటేషన్లు ఇప్పిస్తామని నమ్మబలుకుతున్నారని వారు చెబుతున్నారు. కొంతమంది రాజకీయ పలుకుబడిని ముందుకు తెస్తుంటే, మరికొంతమంది తమకు విద్యాశాఖలో ఉన్నతాధికారి తెలుసునని, ఆయనకు కొంత ముట్టజెబితే డిప్యుటేషన్ సులభమని నమ్మిస్తున్నారని పలువురు టీచర్లు తెలిపారు.

**ప్రభుత్వం విశ్వసనీయత నిలుపుకోవాలి:** ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత పాటించి విశ్వసనీయతను కాపాడుకోవాలి. పలుకుబడి కలిగిన ఉపాధ్యాయులకు డిప్యుటేషన్ పేరిట జిల్లాలు దాటించి బదిలీలు చేయటం సమంజసం కాదు. అనారోగ్యం, భార్యభర్తలు తదితర సహేతుక కారణాలతో బదిలీలు చేయాలనుకుంటే ఒక విధానపరమైన నిర్ణయం తీసుకుని అవసరమైన, అర్హులైన ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వటం సమంజసం. ఉపాధ్యాయులు బదిలీలకోసం అడ్డదారులు తొక్కే పరిస్థితి కల్పించారు. నూతనంగా ఏర్పాటైన ప్రజా ప్రభుత్వంలో అటువంటి పరిస్థితి రాకూడదని కోరుకుంటున్నాం. **– చావా రవి, టీఎస్ యూటీఎఫ్ ప్రధానకార్యదర్శి**

# పంట ఎండుతోందని.. రైతులే గేట్లు ఎత్తారు

(మొదటి పేజీ తరువాయి)

పాతకాలువ కింద సుమారు 10 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ప్రస్తుతం పైరు పొట్ట దశలో ఉంది. గత ఏడాది వర్షాభావ పరిస్థితులతో బోర్లు, బావుల్లో భూగర్భ జలాలు అడుగంటాయి. ప్రస్తుతం వేల ఎకరాల్లో పైర్లు ఎండిపోతున్నాయి. సాగర్ జలాలు రప్పించి కనీసం మూడు తడులైనా ఇవ్వాలని నెలరోజులుగా స్థానిక ఎమ్మెల్యే, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, నీటిపారుదలశాఖ అధికారులను రైతులు కోరుతున్నారు. ఇదే సమయంలో తాగునీటి అవసరాల కోసం ప్రభుత్వం మూడు రోజుల క్రితం సాగర్ జలాలను విడుదల చేసింది. దీంతో జలాశయ నీటిమట్టం ఆదివారం నాటికి 15 అడుగులకు చేరింది. అయితే అధికారికంగా నీటి విడుదలకు అవకాశం లేదని భావించిన కూసుమంచి, నేలకొండపల్లి మండలాల ఆయకట్టు రైతులు ఉదయాన్నే కాలువ గేట్ల వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు. తాళాన్ని ధ్వంసం చేసి, మొత్తం మూడు గేట్లు పైకెత్తి కాలువలోకి నీటిని వదిలారు. ఈ సమాచారం అందిన వెంటనే నీటిపారుదలశాఖ ఈఈ అనసీయ, డీఈఈ మధు, ఏఈ ఇక్రాం అహ్మద్, పోలీసులు చేరుకొని గేట్లు దించేందుకు ప్రయత్నించగా రైతులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. నెల వ్యవధిలో మూడు తడులు ఇవ్వాలని, ఎండిపోయిన పైర్లను కాపాడాలని వేడుకున్నారు. గేట్లు దించితే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. దీంతో సాయంత్రం వరకు నీటి విడుదల కొనసాగింది. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఖమ్మం ఆర్డీఓ గణేశ్, ఖమ్మం గ్రామీణం ఏసీపీ బస్వారెడ్డి, నీటిపారుదలశాఖ ఈఈలు మంగళంపూడి వెంకటేశ్వర్లు తదితరులు చేరుకుని.. రైతు నాయకులతో రాత్రి 7.30 గంటల వరకు చర్చలు జరిపారు. అధికారికంగా నీటి విడుదలకు ప్రయత్నిస్తామని హామీ ఇవ్వడంతో ఎట్టకేలకు ఆందోళన విరమించారు. అనంతరం అధికారులు కాలువ గేట్లను కిందకు దింపారు. అప్పటి వరకు సుమారు 250 క్యూసెక్కుల నీరు కిందకు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది.

# వీళ్లు ఔట్.. వాళ్లు ఇన్

(మొదటి పేజీ తరువాయి)

వచ్చిన వారికి ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, టీపీసీసీ ప్రొటోకాల్ చైర్మన్ హర్కర వేణుగోపాల్, సీనియర్ నేత మల్‌రెడ్డి రాంరెడ్డిలు ఎయిర్‌పోర్టులో ఆహ్వానం పలికారు. వారిని అక్కడి నుంచి నేరుగా ఇబ్రహీంపట్నంలోని ఓ రిసార్ట్‌కు తరలిం చారు. ఈనెల 10వ తేదీన బిహార్‌లో నితీశ్‌కుమార్ ప్రభుత్వం బల నిరూపణ చేసుకోనుండటంతో అప్పటివరకు వీరంతా రిసార్ట్‌లోనే ఉంటారని గాంధీభవన్ వర్గాల ద్వారా తెలిసింది.

# ఉచిత విద్యుత్తు.. రూ. 500కే గ్యాస్

**హైదరాబాద్:** ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఇప్పటికే రెండింటికి శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం.. మరో రెండు హామీల అమలుకు రంగం సిద్ధం చేస్తోంది. గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందజేత పథకాలను అమలు చేయాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది. ఈ నెల 8 నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని, 10న బడ్జెట్ ప్రవేశపెట్టాలని తీర్మానించింది. ఈ సమావేశాల్లోనే పై రెండు హామీల అమలుపై ప్రకటన చేయనుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఆరోగ్యశ్రీ రూ. 10 లక్షలకు పెంపు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఇప్పటికే అమలవుతున్న సంగతి తెలిసిందే. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా ఆరింటినీ అమలు చేస్తామన్న హామీ మేరకు మరో రెండు హామీలను పట్టాలెక్కించనున్నట్లు సమాచారం. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం మూడు గంటలకు పైగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం సచివాలయంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రివర్గం ఆమోదించిన అంశాలను విలేకరులకు వెల్లడించారు. ఆ వివరాలు వారి మాటల్లోనే..



**ఇవీ మంత్రివర్గ నిర్ణయాలు:** ‘ఈ నెల 8 నుంచి బడ్జెట్ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగిస్తారు. మర్నాడు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చిస్తారు. గవర్నర్ ప్రసంగ ప్రతిని మంత్రివర్గం ఆమోదించింది. 10న బడ్జెట్‌ను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. బడ్జెట్ సమావేశాలు ఎన్ని రోజులనేది బీఏసీలో నిర్ణయిస్తాం. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే రెండింటిని అమలు చేస్తున్నాం. ఇందులో ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 14.25 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారు. ప్రతిపక్షాల నోటికి ప్లాస్టర్ వేసే విధంగా మరో రెండింటిని త్వరలో అమలు చేయడానికి వీలుగా అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి ప్రకటిస్తారు. రాష్ట్రంలో బీసీ కులగణన చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. దీని విధి విధానాలను రూపొందిస్తాం.

**వాహన రిజిస్ట్రేషన్ చట్టంలో సవరణలు:** రాష్ట్ర ఏర్పాటు తర్వాత కేంద్ర ప్రభుత్వ గెజిట్‌లో తెలంగాణ వాహనాల రిజిస్ట్రేషన్ కోడ్‌ను టీజీగా ప్రకటించగా.. ఆ నిబంధనలను కాలరాసిన గత ప్రభుత్వం తమ పార్టీ అందరికీ గుర్తుండాలనే ఉద్దేశంతో టీజీని కాదని టీఎస్‌గా నిర్ణయించింది. గెజిట్ మేరకు ‘టీఎస్’ను ‘టీజీ’గా మార్చాలని మా మంత్రివర్గం నిర్ణయించింది. ఇందుకోసం వాహనాల రిజిస్ట్రేషన్ చట్టంలో సవరణలు చేస్తాం. కొడంగల్ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ తీర్మానించింది. రాష్ట్రంలోని 65 ప్రభుత్వ ఐటీఐలను ఆధునికీకరించి.. వాటిలో యువతకు ఉన్నత ఉపాధి అవకాశాలు కల్పించేలా వివిధ కోర్సులను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. హైకోర్టుకు 100 ఎకరాల భూమిని కేటాయించింది. ఈ విషయంలో విద్యార్థులు, ప్రొఫెసర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి మా దృష్టికి వచ్చింది. ఆ సమస్యను త్వరలో పరిష్కరిస్తాం.

**పోస్టుల భర్తీ వేగవంతం:** సత్ప్రవర్తన కలిగిన ఖైదీలకు న్యాయపరంగా క్షమాభిక్ష పెట్టడానికి చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. విధివిధానాలు రూపొందించాల్సిందిగా అధికారులను ఆదేశించాం. ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోంది. ఇప్పటికే ఖాళీల భర్తీ ప్రక్రియ మొదలైంది. మిగిలిన వాటి భర్తీ ప్రక్రియను వేగవంతం చేస్తున్నాం. వ్యవసాయ శాఖలో ఏఈఓ పోస్టులను భర్తీ చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 4 పోస్టులు, మెగా డీఎస్సీ నిర్వహణ తదితర అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. వీటిపై త్వరలో నిర్ణయాన్ని వెల్లడిస్తాం. వివిధ శాఖల్లో పనిచేస్తున్న విశ్రాంత అధికారుల జాబితా ప్రభుత్వం వద్దకు చేరింది. దీనిపై క్యాబినెట్‌లో ప్రస్తుతం చర్చించలేదు.

# నీటి పాపాలు కేసీఆర్‌వే

(మొదటి పేజీ తరువాయి)

కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర సచివాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ‘కృష్ణా, గోదావరి ప్రాజెక్టులను బోర్డులకు స్వాధీనం చేసే విషయంలో కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్‌లు తాము చేసిన పాపాలను కప్పిపుచ్చుకుని.. వాటిని కాంగ్రెస్‌పై నెట్టేందుకు కుట్రలు పన్నుతున్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇలాంటి నిర్ణయమేదీ తీసుకోలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం విధి విధానాలను కేంద్రం రూపొందించాల్సి ఉంది. ప్రతి అంశం తనను అడిగే చేశారని, ఈ చట్టానికి తానే రూపకల్పన చేశానని కేసీఆర్ గతంలోనే చెప్పారు. 2014లోనే దీనికి పునాదిరాయి పడింది. పార్లమెంటులో దీనిపై చర్చ జరిగినపుడు కేసీఆర్ తన పార్టీ తెరాసకు లోక్‌సభాపక్ష నేతగా, కేశవరావు రాజ్యసభాపక్ష నేతగా ఉన్నారు. చట్టంలో ఇలా రావడానికి కేసీఆరే కారణం. 2015 జూన్ 18, 19 తేదీల్లో కేంద్ర జలవనరుల శాఖ వద్ద చర్చలు జరిగిన తర్వాత ఆంధ్రాకు 512, తెలంగాణకు 299 టీఎంసీల కేటాయింపునకు అంగీకరించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, నీటిపారుదల మంత్రి హరీశ్‌రావు తదితరుల నిర్ణయం మేరకు నీటిపారుదల శాఖ కార్యదర్శి ఆ సమావేశ మినిట్స్‌పై సంతకాలు చేశారు. ఆ రోజు 50 శాతం కావాలని అడగకపోగా, ఈ రోజు సగం నీళ్లు రావాలంటున్నారు. తొలుత ఒక్క సంవత్సరానికే అని చెప్పి.. 2019 వరకు ఏటా 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు ఇచ్చేలా కొనసాగించారు. 2019 తర్వాత.. బచావత్ ట్రైబ్యునల్ నీటి వాటాలు తేలేవరకు ఇలాగే కొనసాగిద్దామని ముక్తాయించారు.


**కేసీఆర్, జగన్ చర్చించాకే రాయలసీమ ఎత్తిపోతల:** ప్రగతి భవన్ వేదికగానే రాయలసీమ ఎత్తిపోతలకు కుట్ర జరిగింది. 2020 జనవరి 14న ప్రగతిభవన్‌లో రెండు రాష్ట్రాల సీఎంలు కేసీఆర్, జగన్ కలిసి ఆరుగంటల పాటు సమీక్షించారు. రాయలసీమ ఎత్తిపోతల నుంచి రోజుకు 8 టీఎంసీలు తరలించుకునిపోయేలా అనుమతించారు. శ్రీశైలం కనీస మట్టం 834 అడుగులైతే, 797 అడుగుల మట్టం నుంచి అంటే బురద నీటిని కూడా తీసుకెళ్లేలా 2020 మే నెల 5న ఎత్తిపోతల పథకాన్ని జీవో 203తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టింది. తెలంగాణ అధీనంలోని నాగార్జునసాగర్ ప్రాజెక్టును.. ఏపీ సీఎం జగన్ తమ సాయుధ పోలీసులను పంపి ఆక్రమిస్తే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ప్రస్తుతం ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. దమ్ముంటే ఇప్పుడు ఆక్రమించడానికి ప్రయత్నించు జగన్‌రెడ్డీ.

**అసెంబ్లీలో 48 గంటలు చర్చిద్దాం రండి**

సాగునీటి రంగంపై అసెంబ్లీలో శ్వేతపత్రం ప్రవేశపెడతాం. దీనిపై 48 గంటలు చర్చిస్తాం. చర్చకు రమ్మని కేసీఆర్‌కు సవాల్ విసురుతున్నా. కేటీఆర్, హరీశ్‌రావు కూడా చర్చలో పాల్గొనవచ్చు. కవిత కూడా మాట్లాడతానంటే ఉభయసభల సమావేశం ఏర్పాటు చేస్తాం. కేసీఆర్ మాట్లాడేందుకు పూర్తి అవకాశం ఇస్తాం. ఒక్క నిమిషం కూడా మైక్ కట్ చేయం. ఎవరు తెలంగాణకు ద్రోహం చేశారో తేలిపోతుంది. శ్రీశైలం నుంచి నీటిని తీసుకునే అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసినా తెలంగాణ తీసుకోగలిగేది రోజుకు రెండు టీఎంసీలే. అదే ఆంధ్రా రోజుకు 12 నుంచి 13 టీఎంసీలు తీసుకుంటుంది. వారం రోజులు కళ్లు మూసుకుంటే శ్రీశైలం నుంచి 100 టీఎంసీలు పోతాయి. తర్వాత బురదే మిగులుతుంది.

**50% నీటి కోసం మేం ప్రయత్నిస్తున్నాం**

నీటి వినియోగం ప్రస్తుతం 50 శాతం చొప్పున ఉండాలని కేంద్రానికి చెప్పాం. నికరజలాలు కేటాయించాక ఏ ప్రాజెక్టు నుంచి ఎంత అనే స్పష్టత వస్తుంది. ఆ తర్వాతే ప్రాజెక్టుల అప్పగింతపై చర్చ. కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్‌ను నేను, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కలిసి ఇదే విషయం చెప్పాం. తెలంగాణ తరఫున గత ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేసు వేసి, ఎనిమిదేళ్ల తర్వాత ఉపసంహరించుకుని.. రెండు రాష్ట్రాల మధ్య అంశంగా ట్రైబ్యునల్‌కు పంపింది.



# ‘పద్మశ్రీ’ గ్రహీతలకు రూ.25 లక్షల నజరానా

**హైదరాబాద్:** దేశంలో ఎక్కువ మంది మాట్లాడే భాషల్లో తెలుగు రెండో స్థానంలో ఉందని, తెలుగు వారికి పద్మ అవార్డులు దక్కడం గర్వకారణమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పద్మశ్రీ పురస్కారాలకు ఎంపికైన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల నజరానా, ప్రతినెలా రూ.25 వేల పింఛను అందిస్తుందని ప్రకటించారు. మాదాపూర్‌లోని శిల్పకళావేదికలో ప్రభుత్వం ఆదివారం ఏర్పాటు చేసిన పద్మ అవార్డు గ్రహీతల సన్మాన సభకు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులకు చప్పట్లు, దుప్పట్లే మిగులుతున్నాయని, వారు కనీస అవసరాలకు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాకారులను ప్రోత్సహించేందుకే ఈ సన్మాన సభ ఏర్పాటు చేశామని.. ఈ సందర్భంగా పద్మవిభూషణ్ అవార్డు గ్రహీతలైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సినీనటుడు చిరంజీవి, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు గడ్డం సమ్మయ్య, వేలు ఆనందాచారి, కేతావత్ సోంలాల్, దాసరి కొండప్ప, ఉమామహేశ్వరి, కూరెళ్ల విఠలాచార్యలను సత్కరించారు. వెంకయ్యనాయుడు, చిరంజీవి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు రూ.25 లక్షల చెక్కులను అందచేశారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. కవులను, కళాకారులను గుర్తించి ప్రోత్సహించడం ప్రభుత్వాల బాధ్యతని, అలా జరగనపుడు మన భాష, సంప్రదాయాలు అంతరించిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. ‘దేశంలో అత్యధిక దూరం రోడ్డు మార్గంలో ప్రయాణించి ప్రజల సమస్యలు తెలుసుకున్న ఏకైక నాయకుడు వెంకయ్య నాయుడు. అప్పట్లో జైపాల్‌రెడ్డి, వెంకయ్య జంటకవుల్లా ఉండేవారు. ప్రజల కోసం పరితపించేవారు. వెంకయ్య రాష్ట్రపతి కావాలని ఆకాంక్షిస్తున్నా. ఒకటి రెండు సినిమాలు విజయం సాధించగానే గర్వపడే నటులున్న ఈ రోజుల్లో 46 సంవత్సరాలు నిర్విరామంగా 150కి పైగా సినిమాలు చేసి కూడా నిగర్విగా ఉండటం ఒక్క చిరంజీవికే చెల్లింది’ అని రేవంత్‌రెడ్డి కితాబిచ్చారు..

# చర్చ పెట్టు.. సమాధానమిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టి పాస్ చేసింది కాంగ్రెస్ కాదా? ఆ బిల్లును తయారుచేసింది మీ జైపాల్‌రెడ్డి, జైరాం రమేశ్ కాదా? అసలు పోతిరెడ్డిపాడు గురించి మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు. దానికి వ్యతిరేకంగా అసెంబ్లీలో గట్టిగా పోరాడింది మేమే. పోతిరెడ్డిపాడుకు బొక్క కొట్టి నీళ్లు తీసుకెళ్తుంటే అసెంబ్లీని 30 రోజులు స్తంభింపజేశాం. నాడు టీడీపీలో ఉన్న రేవంత్ పోతిరెడ్డిపాడుపై ఏమాత్రం స్పందించలేదు. రాజకీయాల్లో హుందాతనం ఉండాలని వెంకయ్యనాయుడు ఉదయమే రేవంత్‌కు చెప్పారు. కానీ మధ్యాహ్నమే రేవంత్ చిల్లర మాటలు మాట్లాడారు..”అని హరీశ్‌రావు మండిపడ్డారు. తాము మేం కృష్ణా నీటిలో 50శాతం వాటా ఇవ్వాలని, శ్రీశైలాన్ని హైడల్ ప్రాజెక్టుగా గుర్తించాలని కేంద్రంపై ఒత్తిడి తెచ్చామన్నారు. ప్రాజెక్టుల ను బోర్డుకు అప్పగిస్తే హైదరాబాద్‌కు మంచినీటి సమస్య వస్తుందని.. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్‌లకు సాగునీరు, తాగునీటి సమస్య నెలకొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

**హామీల అమలుపై ప్రశ్నిస్తే ఆరోపణలా? :** కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల అమల్లో విఫలమైందని.. హామీలపై ప్రశ్నిస్తే పసలేని అంశాలతో ఎదురుదాడి చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. డిసెంబర్‌లోనే రూ.4వేలు పింఛన్ ఇస్తామని, ఫిబ్రవరి 1న గ్రూప్-1 నోటిఫికేషన్ ఇస్తామని, డిసెంబర్ 9న రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని డేట్లు పెట్టి.. ఇప్పుడు ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. జాతీయ రాజకీయాల్లో ఇండియా కూటమి ముక్కలవుతోందని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశాలే లేవని హరీశ్‌రావు చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ గెలవనందున రాష్ట్రంలో హామీలను అమలు చేయడం కుదరడం లేదని సీఎం రేవంత్ రెడ్డి సాకు చెప్పబోతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వాలు పడిపోతున్నాయని, తెలంగాణ లోనూ అదే జరగబోతోందని వ్యాఖ్యానిం చారు. ఢిల్లీలో తెలంగాణ వాణిని బలంగా వినిపించాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# వరికి రూ. 500 బోనస్

(మొదటి పేజీ తరువాయి)

వరి తక్కువ వేయాలని, అందుకు ప్రత్యామ్నాయంగా ఉద్యాన పంటలు సాగు చేసి, పంటల సాగులో సమతుల్యత పాటించాలన్నారు. వరితోపాటు అన్ని పంటలకు కూడా కేంద్ర ప్రభుత్వం స్వామినాథన్ సిఫార్సుల ప్రకారం మద్దతుధర ఇవ్వాలని కోరారు. వివిధ దేశాలకు వరి ఎగుమతులపై కేంద్రం విధించిన ఆంక్షలు ఎత్తివేయాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆంక్షలు రాష్ట్రానికి ప్రతిబంధకంగా ఉన్నాయని, రైస్ పాలసీపై కేంద్రం పునరాలోచించుకోవాలన్నారు. కేరళ ప్రజలు దొడ్డు బియ్యం, కర్నాటక ప్రజలు సన్నబియ్యం, మరికొన్ని ఇతర రాష్ట్రాల్లో జనం చిట్టి ముత్యాలు వంటి రకాల బియ్యం వాడుతారని, ఆ ప్రకారం ఆయా రాష్ట్రాలకు తెలంగాణ నుంచి రైస్ అమ్ముకునేలా అవకాశం కల్పించాలని ఆయన కేంద్రాన్ని కోరారు. ఎంత అవసరమైతే అంతమేరకు వరి సాగు చేయాలని, ఎగుమతులు పెంచడం వల్ల రాష్ట్రంలో అదనపు వరిని విక్రయించడానికి వీలుకలుగుతుందని పేర్కొన్నారు. ఆ మేరకు కేంద్రం ఆలోచించి తెలంగాణ రైతులకు మేలు చేయాలన్నారు.

# ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి నాటి సీఎం కేసీఆర్‌ను పిలిస్తే వెళ్లలేదు. ఏపీ చేపట్టిన రాయలసీమ ఎత్తిపోతల టెండర్లు ఖరారై పనులు మొదలుపెట్టాక అపెక్స్ కౌన్సిల్ సమావేశం పెట్టారు. రూ.95 వేల కోట్లు ఖర్చు చేసిన కాళేశ్వరం బ్యారేజీ కుంగిపోతే కేసీఆర్ ఒక్క మాట మాట్లాడలేదు. రూ.1,500 కోట్లతో పూర్తయ్యే సీతారామ ఎత్తిపోతల అంచనాలను రూ.22 వేల కోట్లకు పెంచారు. రూ.7,500 కోట్లు ఖర్చుచేసినా ఒక్క ఎకరాకు కొత్తగా నీళ్లివ్వలేదు. కృష్ణా నది నుంచి గ్రావిటీ ద్వారా రాష్ట్రానికి వచ్చే నీళ్లను వదిలిపెట్టిన కేసీఆర్ 2 టీఎంసీల కోసం రూ.1.27 లక్షల కోట్లు ఖర్చుచేసి గోదావరిపై కాళేశ్వరం ఎత్తిపోతలు కట్టారు. దీని నిర్వహణకే ఏటా రూ.10 వేల కోట్లు ఖర్చుపెట్టాల్సి ఉండగా ఇదేదో గొప్పగా చెప్పుకొన్నారు” అని మంత్రి విమర్శించారు.

# జహార్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీకి అడ్ హాక్ కమిటీ ఎంపిక

## చైర్మన్‌గా రామారావు

## సభ్యులుగా నలుగురు నియామకం





హైదరాబాద్ : ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న జవహార్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ మ్యాక్ హౌసింగ్ సొసైటీకి అడ్- హాక్ కమిటీ నియామకం జరిగింది.. ఆదివారం నిజాంపేటలోని హౌసింగ్ సొసైటీ స్థలంలో జవహర్లాల్ నెహ్రూ జర్నలిస్ట్ మ్యాక్ హౌసింగ్ సొసైటీ జనరల్ బాడీ సమావేశం హైదరాబాద్ జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించింది. ఈ సమావేశంలో జిల్లా సహకార శాఖ రిజిస్ట్రార్ శ్రీమతి రమాదేవి ఆధ్వర్యంలో సభ్యుల సమక్షంలో సొసైటీకి కమిటీని నియమించారు. ఈ అడ్ హాక్ కమిటీకి ముంజేటి రామారావు చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. సభ్యులుగా వూకంటి శ్రీనివాస్ రెడ్డి, పామరతి హేమ సుందర్, ఎస్ ఎన్ సి ఎన్ ఆచార్యులు, ఎం. ఏ. సర్వర్ ఎన్నికయ్యారు.. వీరి ఎంపిక నియామక పత్రాలను వారికి అందజేశారు. అడ్ హాక్ కమిటీ జనరల్ బాడీ సమావేశం శాంతియుత వాతావరణం లో జరిగినట్లు రమాదేవి ప్రకటించారు. ఈ సందర్భంగా సహకరించిన సహకార శాఖ అధికారులకు, సమావేశానికి హాజరైన జర్నలిస్టులందరికీ అభినందనలు తెలియజేశారు..








# క్యాన్సరను చికిత్సతో నయం చేయొచ్చు

రాజేందర్ నగర్ ఫిబ్రవరి 4( వాయిస్ టుడే ) క్యాన్సర్ ను పూర్తిగా నయం చేయగలిగే అధునాతన చికిత్సలు అందుబాటులోకి వచ్చాయని. క్యాన్సర్ బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎరిట్ ఆసుపత్రి డైరెక్టర్, ఆంకాలజిస్ట్ డాక్టర్ విజయ్ కరణ్ రెడ్డి అన్నారు. వరల్డ్ క్యాన్సర్ డే పురస్కరించుకొని మణికొండ మున్సిపల్ లోగల పంచవటి కాలనీ సంక్షేమ సంఘం భవనం వద్ద ఎరిట్ ఆసుపత్రి రాయదుర్గం వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ వేట 16 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నారని, క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందచడానికి, దాని నివారణ,గుర్తింపును, చికిత్సను ప్రోత్సహించేందుకే ప్రతి ఏటా ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం గా జరుపుకున్నారని తెలియజేశారు. డాక్టర్ శిల్ప మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిపై పోరాటం కేవలం రోగి, వైద్యుడికి సంబంధించినదే కాదని , కుటుంబ సభ్యుల పాత్ర కూడా కీలకమన్నారు. క్యాన్సర్ వస్తే బతకరు అనేది కేవలం అపోహ మాత్రమేనని, దయానందుని జీవితంలో వ్యక్తిగత పరిశుభ్రత, 40 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ మిక్సోచితంగా ముందుకు వచ్చి క్యాన్సర్ పరీక్షలు స్వచ్ఛందంగా చేయించుకోవాల్సిందిగా డాక్టర్ శిల్ప కోరారు ..ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్లకు, సీబీఓ వెంకట్ ని పంచవటి కాలనీ సంక్షేమ సంఘం తరపున సీతారాం ధూళిపాళ్ల, సాగర్, రామ్ సుబ్బారెడ్డి, పార్వతి రాధా మాంగల్య , పలు కాలనీ వాసులు స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు.



# శిల్పకళావేదికలో పద్మవిభూషణ గ్రహీతలకు సత్కారం

## రాష్ట్ర ముఖ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## పద్మశ్రీ అవార్డు పొందిన కవులు, కళాకారులకు రూ.25వేల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయం



కూకట్పల్లి : ఫిబ్రవరి 4(వాయిస్ టుడే) హైటెక్ సిటీ, శిల్పకళావేదిక పద్మవిభూషణ గ్రహీతలు మాజీ ఉపరాష్ట్రపతి, మాజీ కేంద్ర మంత్రివర్యులు వెంకయ్య నాయవుడు మెగాస్టార్ చిరంజీవి సన్మాన కార్యక్రమంలో ఆదివారం ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ పద్మ అవార్డు గ్రహీతలను సన్మానించడం ఒక బాధ్యతగా భావిస్తామని, ఇది రాజకీయాలకు అతీతమైన కార్యక్రమమని, అవార్డు గ్రహీతలు ప్రభుత్వాన్ని అభినందించడమంటే, మన ప్రజాపాలనను అభినందించినట్లేనని భావిస్తున్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు రూ.25 లక్షల నగదు బహుమతి ప్రభుత్వం తరపున అందిస్తామని, దీంతోపాటు ప్రతీ నెల పద్మశ్రీ అవార్డు పొందిన కవులు, కళాకారులకు రూ.25వేల పెన్షన్ ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడేందుకు మనమంతా ఏకమై ముందుకు సాగాలని ఆయన హితవుపలికారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేబినెట్ మంత్రులు, రాష్ట్ర నలుమూలలా నుండి కాంగ్రెస్ పార్టీఅభిమానులు, వివిధ నియోజకవర్గ బ్లాక్ ప్రెసిడెంట్స్, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, సినీ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పూర్వ విద్యార్థులంతా ఓ.యు అభివృద్ధి కోసం పనిచేయాలి

## త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి




సికింద్రాబాద్/ కంటోన్మెంట్, ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే ప్రతినిధి): పూర్వ విద్యార్థిగా ఉస్మానియా విశ్వవిద్యాలయం గర్వించేలా నూతన బాధ్యతలను నిర్వర్తిస్తానని, పూర్వ విద్యార్థులంతా ఓ.యు అభివృద్ధి కోసం పనిచేయాలనీ, త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు. దూరవిద్యాకేంద్రం ఆడిటోరియంలో ఉస్మానియా ఫౌండేషన్, ఉస్మానియా పూర్వవిద్యార్థుల సంఘం సంయుక్తంగా ఓయూ ఆయనను ఘనంగా సన్మానించారు. రాజకీయాలకు అతీతంగా పూర్వవిద్యార్థులంతా ఉస్మానియా విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. తన వంతుగా ఓయూ పురోభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. ఇటీవలి కాలంలో ఓయూలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రశంసించిన ఆయన... ఉస్మానియా ఫౌండేషన్, పూర్వవిద్యార్థుల సంఘం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించిన వారిన గౌరవించుకోవాలని సూచించారు. ఫలితంగా ఓయూకు ఆయా రంగాల్లో మరింత రీచ్ పెరుగుతుందని వివరించారు. ఉస్మానియన్లు త్రిపురను సందర్శించి తన ఆతిథ్యాన్ని స్వీకరించాలని కోరారు. అంతకు ముందు ఉస్మానియా ఫౌండేషన్, పూర్వవిద్యార్థుల సంఘం తరపున ఇంద్రసేనారెడ్డి ని ఘనంగా సత్కరించారు. ఓయూ ఉపకులపతి ఆచార్య దండెబోయిన రవిందర్ యాదవ్ మాట్లాడుతూ 21పాయింట్ అజెండాలో భాగంగా తీసుకున్న ప్రతి కార్యక్రమాన్ని పూర్తి చేసిన విషయాన్ని వెల్లడించారు. ప్రవాస ఉస్మానియన్ల సూచనతో సెక్షన్ 8 కంపెనీ కింద ఉస్మానియా ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు ఫలితంగా విదేశీ నిధులను సైతం సజావుగా పొందేందుకు వీలుకల్పించామని అన్నారు. పూర్వ విద్యార్థిగా ఓయూ అభివృద్ధికి తోడ్పాటునందించాలని రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మినారాయణ త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థి నాయకుడిగా ఓయూలో ప్రస్తానం ప్రారంభించిన ఇంద్రసేనారెడ్డి రాజ్యాంగబద్ధమైన ఉన్నత పదవిలో వన్నె తీసుకురావాలని పూర్వవిద్యార్థుల సంఘం ప్రతినిధులు శ్యామోహన్, డాక్టర్ విజయ్, ప్రొఫెసర్ రమేష్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా పౌండేషన్, పూర్వవిద్యార్థుల సంఘం ప్రతినిధులు, పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు అందించిన మల్క కొమురయ్య

కంటోన్మెంట్, ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్లే ఫర్ మల్కాజిగిరి క్రికెట్ టోర్నీ క్రీడల పోటీలలో విజయం సాధించి ప్రధమ , ద్వితియ స్థానంలో నిలిచిన షాబాజ్ జట్టు, భూషణ్ జట్లకు ట్రోఫీ లతో పాటు నగదు బహుమతిగా చెక్కులను మహీంద్రా హిల్స్ లోని బీజేపీ కార్యాలయంలో అందజేసిన బీజేపీ నాయకులు పల్లవి ఫౌండేషన్ చైర్మన్ మల్క కోమరయ్య. ప్రధమ స్థానంలో నిలిచిన షాబాజ్ జట్టుకు వారికి ట్రోఫీ తోపాటు 50 వేల రూపాయల చెక్కును ద్వితీయ స్థానంలో నిలిచిన భూషణ్ జట్టుకు ట్రోఫీ మరియు 20 వేల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం మల్క కోమరయ్య మాట్లాడుతూ... ప్లే ఫర్ మల్కాజ్ గిరి క్రికెట్ టోర్నమెంట్ కు మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధి నలుమూలల నుండి క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు అని మొత్తం 40 జట్లు పాల్గొనగా 440 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు అని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పెట్టిన ఖేలో ఇండియా స్ఫూర్తి తో ఈ టోర్నమెంట్ ను నిర్వహించమన్నారు. .మల్కాజ్ గిరిలో ఉన్న యువతలో క్రీడా స్ఫూర్తిని పెపొందించాడానికి ఇలాంటి టోర్నమెంట్లు పెట్టి దేశానికి మంచి క్రీడాకారులను అందజేయడమే పల్లవి ఫౌండేషన్ ముఖ్య ఉద్దేశం అన్నారు.

# కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 04) : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రగతినగర్ 22, 23 డివిజన్ వాసులు 100 మంది కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు, రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకి ఆకర్షితులై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీలను ప్రతిఒక్కరికి అందేలా ప్రతి ఒక్కరు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా, రమేష్, అరవింద్, వీరబాబు, టేకుల ప్రవీణ్ రెడ్డి, మహేష్, శ్రీశైలం యాదవ్, రఫాత్, అమృత రావు మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మైలార్ దేవ్‌పల్లిలో చిన్నారుల అదృశ్యం కలకలం

రాజేందర్ నగర్ (వాయిస్ టుడే) :- నలుగురు చిన్నారులను నాంపల్లి రైల్వే స్టేషన్లో దొరికారని పోలీసులు ... ఊపిరి పీల్చుకున్న పోలీసులు ఒవైసీ హిల్స్ దానమ్మ జోపిడి వద్ద ఘటన. ఇంటి బయట ఆడుకుంటున్న ముగ్గురు బాలికలను, ఓ బాలుడి అదృశ్యం. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మైలార్ దేవ్ పల్లి పోలీసులు. నాలుగు బృందాలు రంగంలోకి దించిన పోలీసులు స్థానికంగా ఉన్న CC టీవీ ఫూటేజ్‌ను పరిశీలిస్తున్న పోలీసులు.




# వ్యాక్సిన్ తీసుకుందాం.. క్యాన్సర్‌ను నివారిద్దాం

## కాన్సర్ దినోత్సవం సందర్భంగా
## రాందేవ్ రావ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 5 కె రన్

కూకట్ పల్లి : ఫిబ్రవరి 4(వాయిస్ టుడే) ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందహర్భంగా కూకట్ పల్లి రాందేవ్ రావ్ ఆసుపత్రి ఎండి డా, కమలాకర్, సిఈఒ డా, యోబు, అడ్మిన్ స్టాఫ్ కల్పన, రమాదేవి ఆధ్వర్యంలో ఆదివారం 5 కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ఆసుపత్రి యాజమాన్యం విక్రమ్ దేవరావు, మీరా రావు, ప్రశాంత్ రెడ్డి, అపర్ణరావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆసుపత్రి ప్రాంగణం నుంచి మొదలుపెట్టిన ర్యాలీలో ఆసుపత్రి సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్యాన్సర్ నివారణల చర్యలో భాగంగా రాందేవ్ రావు ఆసుపత్రి ఓ ముందడుగు వేసిందని, పాఠశాల విద్యార్థులతోపాటు ఆస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న మహిళా సిబ్బందికి హెచ్ పి వి వాక్సిన్ ఉచితంగా అందజేస్తున్నామన్నారు. వ్యాక్సిన్ తో పాటు కిమోతెరపి సౌకర్యాన్ని కూడా ఆస్పత్రి వర్గాలు అందుబాటులో ఉంచాయని, దత్తత తీసుకున్న 8 పాఠశాలలో సుమారు 100 మంది విద్యార్థినిలకు ఉచితంగా వాక్సిన్ ను అందించడం జరిగిందని, మిగిలిన విద్యార్థులకు త్వరలోనే ఉచిత వ్యాక్సిన్ ను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు ఛాయాదేవి, సుధా సిన్హా, ప్రమోదిని లు మాట్లాడుతూ ముందస్తుగా హెచ్ పి వి వ్యాక్సిన్ ను అందజేయడం ద్వారా సర్వైకల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, త్రోట్ క్యాన్సర్, రాకుండా నివారించవచ్చని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రస్తుత రోజుల్లో క్యాన్సర్ పై ప్రజలకు మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగానే క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఫైవ్ కే రన్ నిర్వహించినట్లు వారు తెలిపారు. ఆసుపత్రిలో ఉచిత, తక్కువ ధరలకు అందిస్తున్న వ్యాక్సిన్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యాజమాన్యం విజ్ఞప్తి చేశారు.

# చిరునామా అడుగుతూ పుస్తెల తాడు చోరీ

బాలానగర్ : ఫిబ్రవరి 4(వాయిస్ టుడే) చిరునామా కోసమని దుకాణంలోకి వచ్చిన ఓ దొంగ మహిళ మెడలోని బంగారు పుస్తెల తాడు తెంచుకొని పరారైన సంఘటన బాలానగర్ పరిధిలో చోటుచేసుకుంది సీఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కె పీ హెచ్ బీ కాలనీలోని శ్రీలక్ష్మి డ్రెసెస్ దుకాణంలో శనివారం సాయంత్రం శ్రీలత(45) టైలరింగ్ చేస్తోంది. అదే సమయంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు దుకాణం ముందు ఆపారు. వెనుక కూర్చున్న వ్యక్తి దుకాణంలోకి వచ్చి శ్రీని తను బాలాజీ లే-అవుట్ చిరునామా కావాలని అడుగుతూ ఆమె మెడలోని నాలుగు తులాల బంగారు పుస్తెల తాడు తెంచుకొని పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.




# మిగిలిన డబల్ బెడ్ రూమ్లను అర్హులైన వారికి ఇవ్వాలి: సిఎన్ రెడ్డిని కలిసిన అర్హులు

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే) : రహమత్ నగర్ డివిజన్ కమలానగర్లో నిర్మించిన 210 డబుల్ బెడ్ రూమ్ లను 100 కొంతమందికి అందించారు మిగిలిన డబల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను అర్హులకు అందజేయాలని కోరారు. కార్పొరేటర్ సిఎన్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ను కలిసి డబల్ బెడ్ రూమ్ లో అందని వారికి ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. గతంలో ఉన్న తెలంగాణ ప్రభుత్వం కమలానగర్లో ఉన్న నిరుపేదల ఇళ్ల ను కూలగొట్టి వాటి స్థానంలో డబల్ బెడ్రూంలు కట్టిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కేవలం 100 ఇండ్ల ఇచ్చి ఇంక 46 కుటుంబాలను రోడ్డుపాలు చేశారంటూ ఇల్లు కోల్పోయిన కమలానగర్ వాసులు ప్రజాభవన్ ముందు ఆవేదన వ్యక్తం చేశారు. రహమత్ నగర్ కాంగ్రెస్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి కి వినతి పత్రం అందించారు .. లబ్ధిదారులు. ..జూబ్లీహిల్స్: ఎమ్మెల్యే వద్దకు వెళ్లి సమస్య తెలిపిన మీ నాయకులకు చెప్పండి అంటూ తప్పించుకునే ప్రయత్నం చేయగా, అధికారుల చుట్టూ సైతం తిరిగి రోడ్డు నా పడ్డామంటూ 46 కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపి తక్షణమే మాకు ఇళ్లను మంజూరు చేయాలని లేని పక్షంలో సామూహిక ఆత్మహత్య చేసుకుంటామని తెలిపారు. గత ఏడు సంవత్సరాల నుండి కిరాయిలు కట్టలేక మా సొంత ఇల్లు కూలగొట్టుకొని బాధ అనుభవిస్తున్నామని త్వరలోనే సమస్యను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పరిష్కరించాలని కోరారు.

## అనుమానాస్పదంగా మృత్యువాత



రాజేంద్రనగర్ (వాయిస్ టుడే):–కొత్త కారు మోజులో స్నేహితులతో జాలిగా వెళ్లి అనుమానాస్పదంగా మృత్యువాత పడ్డాడు. నమ్మశక్యం కాని సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. నార్సింగి ఇన్స్పెక్టర్ జి. హరికృష్ణ రెడ్డి మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ కు చెందిన బుధోలు రమేష్ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తూ ఉండేవాడని అతనికి చిన్ననాటి స్నేహితుడైన వెంకటేష్‌తో పాటు గత ఎనిమిది సంవత్సరాల నుండి మరో స్నేహితుడు శ్రీకాంత్ రెడ్డి లు కలిసి ప్రతిరోజు మద్యం సేవించేవారు. రమేష్ అనే వ్యక్తి మారుతి వ్యాన్ కొనుగోలు చేయడంతో జాలి ట్రిప్పు తో శనివారం ఉదయం 7:30 ప్రాంతంలో యాదగిరిగుట్ట ఇంటి నుంచి బయలుదేరారు. అక్కడి నుంచి తిరిగి ప్రయాణంలో మధ్య మధ్యలో మద్యం సేవిస్తూ అతని స్నేహితులను ఇంటికి దగ్గరలో వదిలివేశాడని, తిరిగి నేను ఇంటికి వెళ్తానని వారితో చెప్పినట్లు పోలీసులు తెలిపారు. ఉదయం మనికొండ మున్సిపాలిటీ పరిశుద్ధ కార్మికులు కారులో మిగతాజీవేగా పడి ఉన్న రమేష్ మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు వెంటనే అక్కడికి చేరుకున్న నార్సింగ్ ఇన్స్పెక్టర్ కారు నంబరు ఆధారంగా దాని ప్రకారం రమేష్ కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## క్యాంప్ రాజకీయాలకు కేరాఫ్‌గా హైదరాబాద్

### అలా వెల్లిన జార?ండ్ ఎమ్మెల్యేలు

### ఇలా దిగిన బీహార్ ఎమ్మెల్యేలు

ఇబ్రహీంపట్నం: వాయిస్ టుడే... ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో మంచాల మండలం ఖగజ్ ఘాట్ సిరి నేచర్ వ్యాలీ రిసార్ట్ కు భారీ కన్వాయితో పోలీస్ బందోబస్తు నడుమ చేరుకున్న బిహారీ ఎమ్మెల్యేలు... నియోజకవర్గంలో బీహార్ ఎమ్మెల్యేల క్యాంప్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న, సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మల్ రెడ్డి రాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్.



## కుటుంబతో కలసి కాలక్షేపంగా గడిపేందుకు గేమ్ తీరి"కెఫే అండ్ ప్లే జోన్ చక్కటి వేదిక

### ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 04) : కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జయభేరి పార్క్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన గేమ్ తీరి"కెఫె అండ్ ప్లే జోన్ ను ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ రుచికరమైన భోజనంతోపాటు కుటుంబ సమేతంగా వినోదాన్ని పొందేందుకు ఒక చక్కటి వేదికగా "గేమ్ తీరి"కెఫె అండ్ ప్లే జోన్ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, వైస్ చైర్మన్ గంగయ్య నాయక్, స్థానిక కౌన్సిలర్ వినోద్, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ చింతల దేవేందర్ యాదవ్, నిర్వహకులు అభినవ్, సూర్య, అమృత్, రామ్ తదితరులు పాల్గొన్నారు.



## "నారీ ఎగ్జిబిషన్"ను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ.వివేకానంద

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 04) : ఐడిపిఎల్ లోని ఎంపిఆర్ కన్వెన్షన్ నందు ఏర్పాటుచేసిన "నారీ ఎగ్జిబిషన్" ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సాధికారత తోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన స్టాలిన్ స్టాల్ లను ఎమ్మెల్యే వీక్షించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శృతి రెడ్డి, దుర్గారాణి, అర్చనారాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభించిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (ఫిబ్రవరి 04) : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 14వ డివిజన్ లో వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్ & లైఫ్ లైన్ ఫౌండేషన్ ఆర్గనైజింగ్ విత్ సపోర్ట్ ఆఫ్ విజ్ఞాన్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో నిజాంపేట్ విజ్ఞాన్ స్కూల్ లో మెగా హెల్త్ క్యాంప్ మరియు బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ సేవలు నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ రాజేశ్వరి చౌదరి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ఈ క్యాంపులో బీపీ, షుగర్, ఈసీజీ, టుడి ఈకో, కంటి పరీక్షలు, క్యాల్షియం టెస్ట్, దంత పరీక్షలు, పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పరచుకోగలరని తెలిపారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న వాసిరెడ్డి హెల్త్ కేర్ ఫౌండేషన్, లైఫ్ లైన్ ఫౌండేషన్, విజ్ఞాన్ స్కూల్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రెవెన్యూ స్పోర్ట్స్ మీట్




రంగారెడ్డి జిల్లా/ఇబ్రహీంపట్నం: వాయిస్ టుడే: ఉమ్మడి రంగారెడ్డి జిల్లా రెవెన్యూ స్పోర్ట్స్ మీట్ ఇబ్రహీంపట్నం సమీపంలోని %వూా+% క్రికెట్ మైదానంలో ఘనంగా జరిగాయి. రంగారెడ్డి, మేడ్చల్ –మల్కాజిగిరి మరియు వికారాబాద్ జిల్లాల నుండి రెవెన్యూ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని వివిధ క్రీడల్లో తమ ప్రావీణ్యాన్ని చూపి ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ముఖ్యంగా క్రికెట్, బాడ్మింటన్, టెన్నికాయిట్, చెస్, క్యారమ్స్, ఖోఖో, మ్యూజికల్ చైర్ తదితర ఆటల్లో రెవెన్యూ ఉద్యోగులు పాల్గొని క్రీడా స్ఫూర్తిని నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ ఉద్యోగులు పని ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి క్రీడలు ఎంతో దోహద పడతాయని ప్రతి ఒక్కరు శారీరకంగా దృడంగా ఉండాలని సూచించారు. ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్ మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కల్గుతుందని, రెవెన్యూ ఉద్యోగులు ఒత్తిడిని చిత్తు చేయడానికి వివిధ రకాల ఆటలు వారి దిన చర్యలో భాగం కావాలని కోరారు. ఈ సందర్భంగా క్రికెట్ లో విజేతగా నిలిచిన రంగారెడ్డి జిల్లా జట్టును అభినందించి జట్టు కెప్టెన్ రామకృష్ణ మరియు బృందానికి ట్రోఫీని అందజేశారు. రన్నరప్ ట్రోఫీని మేడ్చల్ టీమ్ కెప్టెన్ సంతోష్ మరియు బృందానికి అందజేశారు. అలాగే వికారాబాద్ జిల్లా టీమ్ పోరాట స్ఫూర్తికి కెప్టెన్ విజయెందర్ మరియు బృందాన్ని అభినందించారు. వివిధ ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రెసా రాష్ట్ర అధ్యక్షులు వంగ రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్ కుమార్ లతో పాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాణాల రాంరెడ్డి, కె.నిరంజన్, ఎండీ. అన్వర్, జాయింట్ సెక్రటరీ వాణి రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పి.సుధాకర్, వికారాబాద్ జిల్లా సెక్రటరీ విజయెందర్, రంగా రెడ్డి జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ వై.రామకృష్ణ, ట్రెసా సభ్యులు ప్రసన్నలక్ష్మి, నాగజ్యోతి, కిరణ్,, రాజేశ్వర్ రెడ్డి, తారక్, సాగర్, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఆర్గనైజ్ చేసిన నిర్వాహకులు సుధాకర్, వాణి, రామకృష్ణ బృందాన్ని ట్రెసా రాష్ట్ర నాయకులు అభినందించారు.



## జూటా మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

పటాన్ చెరు : పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడం జరిగింది. పటాన్‌చెరులో గెలిచామనే తీపి, మన ప్రభుత్వం రాలేదని చేదు ఉంది. ఇది తీపి చేదుల ఉగాది పచ్చడి. ప్రజలకు మనపై ఎంతో నమ్మకం ఉన్నది. కేవలం 1.8 శాతం ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయాం. మనకు 39 సీట్లు వచ్చాయి. ప్రజలకు కాంగ్రెస్ పాలన తీరు అర్థమైంది. కేసీఆర్ అంబేద్కర్ విగ్రహం నిర్మించారు. ప్రగతి భవన్, కొత్త సచివాలయం నిర్మించారు. విపక్షాలు దుష్ప్రచారం చేశాయి. కాంగ్రెస్ ఇప్పుడు వాటినే వాడుకుంటోంది. ప్రగతి భవన్‌లో 150 రూములు ఉన్నాయని ఉత్తమ్ కుమార్ అప్పట్లో ఆరోపించారు. ఇప్పుడు ఎన్ని ఉన్నాయని అసెంబ్లీ సాక్షిగా అడిగితే తల కిందికి వేసుకున్నాడు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతున్నాం. మేమేం తొందరపడడం లేదు. మీరు చెప్పిన తేదీల్లో అమలు కాలేదు కాబట్టే ప్రశ్నిస్తున్నాం. రైతుబంధు ఇస్తున్నామని నేను చెబితే ఎన్నికల కమిషన్ దగ్గరికి వెళ్లి ఫిర్యాదు చేసి ఆపించారు. కాంగ్రెస్ పెంచిన రైతుబంధును ఇవ్వకుండా మాట తప్పింది. వడ్లకు బోనస్ ఇవ్వలేదు. వృద్ధులకు 4 వేల పింఛన్ ఇస్తామని ఇవ్వలేదు. జనవరిలో 2 వేల పింఛన్ కూడా ఇవ్వలేదు. ఒక నెల పింఛన్ ఎగ్గొట్టారు. కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయింది. ఇళ్లకు ఉచిత కరెంట్, 15వేల రైతు బంధు, డిసెంబర్ 9న రుణమాఫీ.. ఇలాంటి జూటా మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వ నిర్ణయంతో 15 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరున్నర లక్షల మంది ఆటోడ్రైవర్లను రోడ్డున పడేశారు. పింఛన్ ఎగవేత, రైతుబంధు ఇవ్వకపోడం, మాట ప్రకారం ఫిబ్రవరి 1న గ్రూప్ 1 జాబ్ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతోంది. కాంగ్రెస్ ఢిల్లీలో అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు. దానికి వేసే ఓటు నిరుపయోగం. ఢిల్లీలో మన గొంతును బలంగా వినిపించాలంటే పార్లమెంటులో మనకు బలం ఉండాలి. ఎన్నికల్లో సత్తా చూపాలి. బీజేపీ రాముడి పేరుతో ఓట్లు అడుగుతోంది. మహిపాల్ పటాన్‌చెరులో 150 గుళ్లు కట్టించాడు. కేసీఆర్ యాదాద్రి గుడి కట్టించారు. ఆ పేరుతో మేం ఓట్లు అడగలేదు. దేవుడు అందరివాడు. మన పటాన్‌చెరు, మెదక్ అభివృద్ధి చెందాలంటే కష్టపడి పనిచేయాలి. ఈ అంశాలను ప్రజల్లో చర్చకు పెట్టాలి.

## అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం అందిస్తాం

### రజక సంఘ భవనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే) వేములవాడ రూరల్ శాత్రజ్ పల్లి గ్రామంలో రజక సంఘ భవనాన్ని ప్రారంభించారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం ఉంటుందని అన్నారు. శాత్రాజ్ పల్లి గ్రామంలో నూతన రజక సంఘం ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమన్యాయం ఉంటుందని వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. గ్రామంలోని అన్ని సమస్యలను త్వరలో పరిష్కరించుకుందామని అన్నారు.. ప్రతి కుల సంఘాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుని కమ్యూనిటీ హాల్‌లతో పాటు సంఘ భవనాల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తుందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల్లో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ 10 లక్షల వరకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. మిగతా గ్యారంటీలను త్వరలోనే అమలు చేస్తామన్నారు.

### క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు

ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం తంగళ్ళపల్లి మండలం రాళ్లపేట గ్రామంలో రాళ్లపేట ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు.

వాయిస్ టుడే – జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధిలో సైదాబాద్ గ్రామ శివారులో గల శ్రీ దుబ్బ మల్లికార్జున స్వామి ఆలయాన్ని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భోగం అభినవరావు వెంకటేష్ రవీందర్ మరియు తదితరులు పాల్గొన్నారు



వాయిస్ టుడే – జమ్మికుంట :జమ్మికుంట పట్టణంలో ఆదివారం రోజున ట్రస్మా మండల అధ్యక్షుడు పుల్లూరు సంపత్ రావు అధ్యక్షతన పివిఆర్ గార్డెన్లో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి , ఎంఈఓ విడుపు శ్రీనివాస్ పాల్గొన్నారు. మోటివేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ రవికాంత్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యతోపాటు విజ్ఞానం, విధేయత అలవర్చుకోవాలని మేధోసంపతి కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.

# వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరడం ఖాయం డీకేఅరుణ



కంటోన్మెంట్, ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే ప్రతినిధి) వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయమని, మళ్లీ మోడీ ప్రధానమంత్రి అవడం పక్క అని, బిజెపి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, మాజీ మంత్రి డీ.కే అరుణ తెలిపారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో, పార్లమెంట్ ప్రవాస్ కార్యక్రమం సందర్భంగా బస్తీ చలో, కాలనీ చలో అభియాన్ వర్క్ షాపు సందర్భంగా, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి డీ.కే అరుణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ పర్యటనలో భాగంగా, బీజేపీ మల్కాజ్ గిరి మేడ్చల్ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై, విలేకరులతో మాట్లాడుతూ... రాబోతున్నటువంటి పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుండి ప్రతి పార్లమెంటు నియోజకవర్గం బిజెపి పార్టీ అభ్యర్థులను గెలుచుకోవడం కోసం, ప్రతి పార్లమెంటు కార్యక్రమంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు.

నరేంద్ర మోడీ పాలనలో గత 10 సంవత్సరాలుగా ఈ దేశంలో సాధించినటువంటి ప్రగతిని, సంక్షేమ పథకాలను కూడా ప్రజలకు తీసుకోవడం కోసం, అనేక కార్యక్రమలను రూపొందించామని తెలిపారు. ప్రజలను మభ్యపెట్టి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పి, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా, వచ్చే పార్లమెంట్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఆరు గ్యారెంటీలు అమలు అవుతాయని చెప్పడం విడ్డూరంగా ఉందని ఆమె, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, లేకపోతే ప్రజలు మీ పార్టీని భూస్థాపితం చేస్తారని ఆమె కాంగ్రెస్ ప్రభుత్వాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాస వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్, సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు శ్యాంసుందర్ గౌడ్, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, సామా రంగారెడ్డి, జయశ్రీ, మల్కాజ్ గిరి పార్లమెంటు కన్వీనర్ ఆర్కే శ్రీను, మల్కాజ్ గిరి పార్లమెంట్ ఇన్ చార్జీ గోలి మధుసూదన్ రెడ్డి, ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ అధ్యక్షుడు రాజముత్తుల సంతోష్ గౌడ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మున్నూరు కాపు నిత్యన్న దాన సత్రం వార్షికోత్సవం

### ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ ఒ ఆది శ్రీనివాస్, తీన్మార్ మల్లన్న



వేములవాడ, ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే) దక్షిణ కాశిగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువై ఉన్న వేములవాడ పట్టణంలో శ్రీ రాజరాజేశ్వరి మున్నురుకాపు నిత్యాన్నదాన సత్రం 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్, తీన్మార్ మల్లన్న హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు రాజన్న భక్తులకు వసతితో పాటు,నిత్యాఅన్నదానం చేస్తూ నేడు 11 వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. 10 సంవత్సరాల క్రితం మెగాస్టార్ చిరంజీవి చేతులమీదుగా సత్ర భవనాన్ని గొప్పగా ప్రారంభించుకున్నమని గుర్తు చేశారు. మున్నూరు కాపులు వ్యవసాయం చేస్తూ దేశ,రాష్ట్ర ఆర్థిక అభివృద్ధిలో కూడా తమ పాత్ర నిర్వర్తిస్తున్నారని అన్నారు.మున్నూరుకాపుల అభివృద్ధికి ప్రభుత్వం తరపున కూడా సహాయ సహకారాలు అందిస్తారని,త్వరలోనే మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మున్నూరుకాపులు ఏకం అయినప్పుడు మాత్రమే రాజ్యాధికారం సాధ్యం అవుతుందని అన్నారు.రాబోవు ఎన్నికల్లో మనం అందరూ కలసిగట్టుగా ఉంటూ రాజకీయంగా ముందుకు పోవాలని అన్నారు.మున్నూరు కాపు బిడ్డ అయిన తీన్మార్ మల్లన్న తన స్వరం ద్వారా నా గెలుపులో భాగస్వామ్యం అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తన గళం ద్వారా రాష్ట్రంలో పెత్తందారి వ్యవస్థను కూలదోయడానికి ప్రయత్నం చేశాడన్నారు. రానున్న రోజుల్లో శ్రీ రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన సత్రం ద్వారా కొనసాగుతూ అభివృద్ధి పథంలో కొనసాగాలని కోరారు.

## ప్రమాదవశాత్తు ముల్కనూరు వాసి మృతి



భీమదేవరపల్లి వాయిస్ టుడే ఫిబ్రవరి 4 : గుడికందుల శ్రీకాంత్ తండ్రి పేరు కనకయ్య, వయస్సు 39 సంవత్సరాలు, కులం రజక, వృత్తి గవర్నమెంట్ టీచర్, గ్రామం ముల్కనూరు. ఇతని తండ్రి యగు గుడికందుల కనకయ్య తండ్రి పేరు ఓదెలు ,వయసు 66 సంవత్సరాలు, కులం రజక ,అను అతడు తేదీ 01/02/2024 రోజున ఉదయం 8 గంటలకు రోజు మాదిరిగానే కాలకృత్యాలు తీర్చుకోవడానికి బాత్రూంకి వెళు తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కళ్ళు తిరిగి కిందపడిపోయాడు వెంటనే అతని భార్య చిలుకమ్మ చూసి వాళ్ళ మరిది కుమారుడు అయిన త్రిజ్ఞానేష్ పిలవడం జరిగింది వెంటనే ద్విచక్ర వాహనంపై సుధాకర్ హాస్పిటల్ ముల్కనూరుకు తీసుకు వెళ్లడం జరిగింది అనంతరం మెరుగైన వైద్యం కోసం 108 లో ఏకశిలా హాస్పిటల్ హన్మకొండ కు తీసుకువెళ్లడం జరిగింది అనంతరం తేదీ 02/02/2024 రోజున మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రాంతంలో డాక్టర్ సూచన మేరకు ఎంజీఎం హాస్పిటల్లో అడ్మిట్ చేయడం జరిగింది చికిత్స పొందుతూ తేదీ 03/02/2024 రోజున సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో మృతి చెందినాడని డ్యూటీ డాక్టరు తెలిపినారు .కుమారుడు గుడి కందుల శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయిబాబు అన్నారు



## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన

హనుమకొండ/భీమదేవరపల్లి వాయిస్ టుడే ఫిబ్రవరి 4: హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కొత్తకొండ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ఈవో పి. కిషన్ రావు ఆదివారం పరిశీలించారు. 30 ఏండ్లకు పైగా చరిత్ర కలిగిన ముల్కనూర్ సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రానున్నారు. ఈ మేరకు జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఆయనతో కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, గుడికందుల రాజు ఉన్నారు.

## నేటి నుంచి జరగబోయే గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



కరీంనగర్ ఫిబ్రవరి 04(వాయిస్ టుడే)భారతీయ జనతా పార్టీ జాతీయ శాఖ పిలుపుమేరకు సోమవారం నుండి ప్రారంభమవుతున్న గావ్ చలో అభియాన్ (పల్లెకు పోదాం) కార్యక్రమాన్ని బిజెపి శ్రేణులు విజయవంతం గా నిర్వహించాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి సూచించారు. ఆదివారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ పదేళ్లలో బిజెపి మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లడానికి బిజెపి జాతీయ నాయకత్వం గావ్ చలో అభియాన్ కార్యక్రమం చేపట్టిందన్నారు. జిల్లాలోని బిజెపి జాతీయ,రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, పార్టీ అనుబంధ మోర్చ బాధ్యులందరూ ఇట్టి కార్యక్రమంలో పాల్గొని ప్రోగ్రాం ను విజయవంతం చేయాలన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గం లో గావ్ చలో కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. బిజెపి బాధ్యులు తమ తమకు కేటాయించిన గ్రామాలకు సోమవారం తరలి వెళ్లాలని సూచించారు. బిజెపి మోడీ ప్రభుత్వ పాలన, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను పల్లెల్లోని ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో , గ్రామాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడానికి గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని జాతీయ నాయకత్వం చేపట్టిందన్నారు.



## కరీంనగర్ ఆర్మ్డ్ ఫోర్సెస్ (సాయుధ బలగాల) అనువల్ మొబిలైజషన్ ముగింపు

**ఉత్తమ సేవలందించిన పలువురు పోలీసు అధికారులు , సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పలు సేవా పథకాలను కరీంనగర్ పోలీస్ కమీషనర్ అందజేత.**

కరీంనగర్ ఫిబ్రవరి 04(వాయిస్ టుడే)ప్రతి సంవత్సరం రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో పనిచేసే సాయుధ బలగాల పోలీసులకు నిర్వహించు అనువల్ మొబిలైజషన్ పది రోజుల శిక్షణ కార్యక్రమం ఆదివారం నాడు ముగిసింది. ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ మాట్లాడుతూ ఈ శిక్షణలో ఆర్మ్డ్ ఫోర్స్ కి సంబంధించి బేసిక్ ట్రైనింగ్ లో నేర్పించే అంశాలన్నిటిపైనా పరేడ్ , డ్రిల్ , ఆయుధాల వినియోగం , ఫైరింగ్ మొదలగు అంశాలన్నిటి పై తిరిగి అవగాహనా కల్పిస్తామన్నారు. మొబిలైజషన్ ముగింపు సందర్భంగా ఆరు ప్లాటూన్ లతో కూడిన పరేడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్లాటూన్ కమాండర్ గా రిజర్వు ఇన్స్పెక్టర్ మోడెమ్ సురేష్ వ్యవహరించి అద్భుతంగా పరేడ్ ప్రదర్శించారన్నారు. అన్నీ ఉద్యోగాల్లోకెల్లా పోలీస్ ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదని, దాన్ని నిర్వహించాలంటె ఫిసికల్ ఫిట్ నెస్ తో పాటుగా మానసికంగానూ ధృడంగా ఉండాలన్నారు . నిత్యం పని ఒత్తిడిలో వుండే సిబ్బందికి ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు మరింత ధృడంగా ఉండేలా ఎంతో దోహద పడతాయన్నారు. శిక్షణలో ప్రతిభ కనబరచిన పలువురు పోలీసు అధికారులు, సిబ్బందికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో వివిధ స్థాయిల్లో పనిచేస్తూ ఉత్తమ సేవలందించినందుకు గాను పలువురు పోలీస్ ఉత్తమ సేవలందించిన పలువురు పోలీసు అధికారులు , సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పలు సేవా పథకాలను ప్రకటించింది. జిల్లాలో 22 మందికి తెలంగాణ రాష్ట్ర సేవా పథకం, ముగ్గురికి గాను ఉత్కృష్ట సేవా పథకం, ఇద్దరికీ గాను అతి ఉత్కృష్ట సేవా పథకాలు ప్రకటించబడ్డాయి. ఆయా పథకాలను ఈ సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీస్ చేతుల మీదుగా వారికి అందచేశారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు సి రాజు (పరిపాలన) , లక్షినారాయణ (శాంతి భద్రతలు), ఏసీపీ లు నరేందర్ (టౌన్), కరుణాకర్ రావు (రూరల్ ), జీవన్ రెడ్డి (హుజురాబాద్), శ్రీనివాస్ (స్పెషల్ బ్రాంచ్), ప్రతాప్ (ఏ ఆర్), లతో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్నా తీన్మార్ మల్లన్న



వేములవాడ, ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే) దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నాగిరెడ్డి మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామీ వారి ప్రసాదం ఆలయ పర్యవేక్షకులు అలీ శంకర్ ప్రోటోకాల్ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ఆలయ ఇన్స్పెక్టర్ సంక పెల్లి పవన్ ఎడ్ల శివ అందజేసిన ఆలయ అర్చకులు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ తొలిసారి వేములవాడ రాజన్న దర్శించుకునేందుకు వచ్చానన్నారు. భక్తులకు అనుగుణంగా రాజన్న ఆలయం అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందన్నారు. తప్పకుండా మరోసారి కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకుంటామని తెలిపారు.

## కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పక్షాన హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జిగా చిదురాల సురేష్



భీమదేవరపల్లి వాయిస్ టుడే ఫిబ్రవరి 4: యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి ద్వివేది మరియు సయ్యద్ ఖలీద్ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి , కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ పక్షాన లిహుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జీ గా బాధ్యతలు ఇచ్చినందుకుహృదయపూర్వక ధన్యవాదాలు. ఇట్టి నియామకానికి సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రివర్యులు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి మరియు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రేపల్లి రంగనాథ్ పడాల రాహుల్ తూంకుంట ఆంక్షరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంధ్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిదురాల సురేష్ మాట్లాడుతూ హుస్నాబాద్ ఎమ్మెల్యే మంత్రివర్యులు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నాయకత్వములో అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన విధంగా కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా హుస్నాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ కష్టపడి పని చేసి కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని గెలిపించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా యువజన కాంగ్రెస్ కష్టపడి పని చేసి రాహుల్ గాంధీ బహుమతిగా ఇస్తామన్నారు

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకోవాలి

### హిందు వాహిని సంఘం కో కన్వీనర్ తూర్పాటి మెండిస్



తొర్రూర్ ఫిబ్రవరి 04: ఈనెల 19వ తేదీన తొరూరు లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా హిందూ వాహిని ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేపట్టడం జరుగుతుంది కావున అన్ని కుల సంఘాల నాయకులు హిందూ బంధావులు అందరూ పాల్గొని ఈ యొక్క శివాజీమహారాజ్ జయంతి ని విజయవాతం చెయ్యగలరు శివాజీ మహారాజ్ అంటే కొందరి వాడు కాదు అందరి వాడు అని మనమందరం కలిసి ఈ యొక్క కార్యక్రమని విజయవంతం చెయ్యాలని హిందూ వాహిని మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు . కో. కన్వీనర్ తూర్పటి మెండిస్. పిలుపునిచ్చారు.

## డయాలసిస్ పేషంట్లకు బియ్యం సాయం

### ఎమ్మెల్యే దంపతుల చేతుల మీదుగా...



పెద్దపల్లి జిల్లా: జనవరి. 4 (వాయిస్ టుడే) గోదావరిఖని: సహృదయ ఫౌండేషన్, నీడ స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం.. 10మంది నిరుపేద డయాలసిస్ పేషెంట్లకు 25kgs బియ్యంతో పాటు ఆర్థిక సాయం అందజేత... మార్కండేయ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో సహృదయ ఫౌండేషన్ (USA) వారి సహకారం తో నీడ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యలో జరిగిన కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా పాల్గొని పదిమంది నిరుపేద డయాలసిస్ పేషంట్లకి 25 కేజీల బియ్యం,మరియు నీడ పెన్షన్ ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ.. స్థానికంగా నీడ స్వచ్ఛంద సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అనిర్వచనియమని, అంతే కాకుండా ఇతర సంస్థలతో కూడా స్థానికంగా ఉన్న నిరుపేదలకు ఆర్థిక సాయం అందించడం గొప్ప విషయమని అన్నారు. సహృదయ ఫౌండేషన్ యూఎస్ఏ వారు నిస్వార్థంగా ప్రాంతాలతో సంబంధం లేకుండా మా రామగుండం నియోజకవర్గంలో నిరుపేద పేషెంట్లకు సహాయ సహకారాలు అందించడం వారి సేవ స్ఫూర్తి కి నిదర్శనమని అన్నారు. సహృదయ ఫౌండర్ తాడివాక బిందు ను ప్రత్యేకంగా అభినందించారు. ఇకముందు కూడా ఈ ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నియోజకవర్గంలో చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్, నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు పల్లెర్ల రమేష్ గౌడ్, నాయకులు చుక్కల శ్రీనివాస్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, ఎండి ముస్తఫా, గట్ల రమేష్, రాజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తం ఇచ్చి ప్రాణాలు కాపాడిన కార్పొరేటర్ ముస్తఫా!



పెద్దపల్లి జిల్లా: జనవరి. 4 (వాయిస్ టుడే) గోదావరిఖని: లక్ష్మీ నగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో మహిళకు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా బ్లడ్ అవసరం ఉండగా విషయం తెలుసుకున్న 44 డివిజన్ కార్పొరేటర్ ఎండి ముస్తఫా వేంటనే స్పందించి ఆదివారం AB పాజిటివ్ బ్లడ్ రక్తదానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ముస్తఫా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని రక్తదానం చేయడం వల్ల ప్రాణాపాయ స్థితిలో ఉన్న మరొకరి జీవితాన్ని నిలిపిన వారం అవుతమని, అంతే కాకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వడం వల్ల కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందాని, మన ఆరోగ్య సమస్యలు కూడా లేకుండా శక్తివంతంగా తయారయ్యే అవకాశం ఉంటుంది అన్నారు. మనం రక్తం ఇచ్చిన ఇవ్వకపోయినా రక్త కణాలు వాటంతటవే వాటి జీవితకాలం అనంతరం మృతి చెందడం జరుగుతుంది కావున వాటిని వేరొకరికి దానం చేసి వారి ప్రాణాలను కాపాడడం మన అదృష్టంగా భావించాలని వారు అన్నారు.

## భవన నిర్మాణానికి 10 లక్షలు మంజూరు చేయిస్తా

### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు

### ఫోటోగ్రాఫర్లకు పరివార్ కార్డుల పంపిణీ



పెద్దపెల్లి జిల్లా: జనవరి. 4 (వాయిస్ టుడే) గోదావరిఖని: జిల్లాలోని ఫోటోగ్రాఫర్ ల సంక్షేమానికి కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని ప్రవేట్ గార్డెన్ లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫోటోగ్రాఫర్ల మేళాకు ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల సౌకర్యార్థం ఫోటో భవ నిర్మాణానికి కృషి చేస్తానని, 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం, అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి పోగుల విజయకుమార్, కోశాధికారి వనపర్తి శ్రీనివాస్, ఫోటోటెక్ టీం ఓం ప్రకాష్, జూలూరి మధు,జిలా కార్యవర్గ సభ్యులు, 14 మండలాల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారిలతో అధిక సంఖ్యలో ఫోటో వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.



## హుజురాబాద్ ఎమ్మెల్యే గెలుపు.. గెలుపే కాదు

### హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్

వాయిస్ టుడే – జమ్మికుంట: హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితెల ప్రణవ్ ఆదివారం రోజున జమ్మికుంట పట్టనంలోని వినాయక గార్డెన్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే గెలుపు గెలుపే కాదని కేవలం సానుభూతి మాటలతో సానుభూతి ఓట్లతో గెలిచాడని పేర్కొన్నారు. త్వరలోనే ఈ ప్రాంతంలోని బి ఆర్ ఎస్ నాయకులు చేసిన అవినీతిని బయటపెడతామన్నారు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేసి ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడతానని తెలియజేశారు. ఈ సమావేశంలో జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పత్తి కృష్ణారెడ్డి, గుడేపు సారంగపాణి , పోనగంటి మల్లయ్య , సుంకరి రమేష్ , మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మరియు శ్రీధర్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం



వాయిస్ టుడే – జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలో ఆదివారం రోజున ట్రస్మా మండల అధ్యక్షుడు పుల్లూరు సంపత్ రావు అధ్యక్షతన పివిఆర్ గార్డెన్లో పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతిరెడ్డి , ఎంఈఓ విడుపు శ్రీనివాస్ పాల్గొన్నారు. మోటివేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రొఫెసర్ రవికాంత్ మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే విద్యతోపాటు విజ్ఞానం, విధేయత అలవర్చుకోవాలని మేధోసంపతి కలిగి ఉండాలని విద్యార్థులకు తెలియజేశారు.



## ప్రశాంతంగా సీఓఈ ప్రవేశ పరీక్ష

తొర్రూరు:లిఫిబ్రవరి4వాయిస్ టుడే: సాంఘిక సంక్షేమ గురుకులాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీ ఓ ఈ ) కళాశాలల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకై నిర్వహించిన ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. డివిజన్ కేంద్రంలోని సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 576 మందికి గాను 561 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 15 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాన్ని ఆర్సిఓ కె. ప్రత్యూష తనిఖీ చేసి సూచనలు చేశారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ జయశ్రీ, తహసిల్దార్ వినోద్ కుమార్, ఎస్సై జగదీష్ లు ఉన్నారు.



## మిగిలిన కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించాలి

తొర్రూరు:లిఫిబ్రవరి 4వాయిస్ టుడే: రెగ్యులర్ కాకుండా మిగిలిన కాంట్రాక్టు అధ్యాపకులను వెంటనే క్రమబద్ధీకరించాలని ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బరిగల నారాయణ కోరారు. కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు, ఎస్సీ ఎస్టీ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం హనుమకొండలో రాష్ట్రమంత్రి కొండా సురేఖను కోరారు.

ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధ్యాపకుల సంఘం-2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ... పలు సాంకేతిక కారణాలతో అనేకమంది కాంట్రాక్టు అధ్యాపకులు కాకుండా మిగిలిపోయారని, జనరల్ కళాశాలల్లో 25 మంది ఒకేషనల్ కళాశాలల్లో 411 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు రెగ్యులర్ కాలేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి వారి సర్వీసులను క్రమబద్ధీకరించి ఆదుకోవాలని కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా ప్రభుత్వమని, అధ్యాపకుల సమస్యలు కచ్చితంగా పరిష్కరిస్తామని మంత్రి సురేఖ హామీనిచ్చారు. విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేసేందుకు అధ్యాపకులు కృషి చేయాలని కోరారు. అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాచర్ల కరుణాకర్, ఆర్షం జనార్ధన్, నాయకులు బన్న ఐలయ్య, భూక్యరాజు, కిషన్, రాము తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన యువ నాయకులు కంది కృష్ణ చైతన్య రెడ్డి

నర్సంపేట(వాయిస్ టుడే) చెన్నరావుపేట మండలం నెం 1 కాలనీ గ్రామానికి చెందిన మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు సాధు నరసింగరావు యొక్క సోదరుడు సాధు చిరంజీవి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న కంది కృష్ణ చైతన్య రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యంని ఇచ్చి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ఇచ్చారు .ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నర్మెట సాంబయ్య, ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షుడు బారేపాక నవీన్ ,జంగిలి పాణి, అనుముల మల్లయ్య , మందుల సాగర్, ఆకులపెల్లి సుదర్శన్ ,సింగిరెడ్డి అనిల్, అలవాల ప్రశాంత్ ,జంగిలి సతీష్ , జంగిలి పవన్ జంగిలి కేశవ్ మరియు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



## రామానుజ ట్రస్ట్ వారి ప్రగతి నివేదిక గ్రంథావిష్కరణ

నర్సంపేట(వాయిస్ టుడే) ఆదివారం హైదరాబాద్ ఎల్బీ నగర్ నమిత ఎవరెస్టు కన్వెన్షన్ నందు ఏర్పాటు చేసిన ట్రస్ట్ చైర్మన్ మాచవరం.వెంకటేశ్వర్లు రామానుజ ఫిలిసోఫికల్ ఫౌండేషన్ ట్రస్ట్, వారి అధ్యక్షతన ట్రస్ట్ సభ్యులు, కార్యదర్శి, పేరంబుదురు.శుభాస్, శ్రీనాథ్ సూరి, దాస్యం.మురళీధర్ స్వామి, శ్రీధర్, సాలగ్రామ గిరి, ధర్మపురి.శ్రీనివాస్,బెల్లంకొండ.పద్మావతి, తిరుణగరి. వెంకటరమణ సంగం కార్యదర్శి, డిఎలెన్ స్వామి, టి.కిషన్, వరంగల్ జిల్లా నుండి ఎస్వీ.రవీంద్రనాథ్ దాస్యం.రంగనాథ్ స్వామి, వారి సమక్షంలో ప్రగతి నివేదిక గ్రంథావిష్కరణ ఘనంగా జరిగింది కార్యక్రమంలో హైదరాబాద్ శాఖ నుండి అయ్యవారి.ప్రభాకర్ ఎల్బీ నగర్ సురేష్ పరియాద , మహేశ్వరం నుండి అశోక్ రంగా రెడ్డి, నర్సంపేట నుండి రుపావతి మహిళలు సభ్యులు ట్రస్ట్ దాతలు చాత్తాధ శ్రీవైష్ణవ బంధువులు సుమారు 150 మందిపాల్గొన్నారు, కార్యక్రమంలో చైర్మన్ మాచవరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రగతి నివేదిక గ్రంథంలో పదవుల్లో ఉన్న వారి దృశ్య మాలికలు పూర్వము జరిగిన సమాజ సేవలోని సన్నివేశాలు, ఆర్తులను ఆదుకున్న విషయ దృశ్యమాలికలు, పండుగ పర్వదిన విశేషాలు, దృశ్యాలు ట్రస్ట్ సేవలు అన్ని సమాచారం నిమిత్తం గ్రంథం ప్రారంభించి అన్ని జిల్లాలకు పంపిణీ చేయడం జరుగుతుందని మన సంగం బంధు ఉన్నతస్థుల నుండి దేశ విదేశాల నుండి ట్రస్ట్ కి డోనేషన్స్ తెప్పించుకోవడం, విరాళాలు ప్రతి సం.రం ఇవ్వండం జరుగుతుంది, ఈ సందర్భంగా ఆర్థిక దాతాలకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సుమారు 30 మందికి పైగా మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు, అనంతరం సపాటు తో కార్యక్రమం సుసంపన్నం అయినది.



# అమరవీరుల త్యాగాలు మరువలేనివి

**పోరాటాల పురిటి గడ్డ...**

**యోధులకు జన్మనిచ్చిన గడ్డకరివిరాల కొత్తగూడెం**

**వర్ధిల్లి రాములు పార్టీ అభివృద్ధికి చేసిన కృషి మరువలేనిది.**

**వర్ధిల్లి రాములు సంతాపసభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**

సూర్యాపేట/తుంగతుర్తి: ఫిబ్రవరి 4(వాయిస్ టుడే ప్రతినిధి) పోరాటాల పురిటి గడ్డ మహనీయులకు జన్మనిచ్చిన కరివిరాల కొత్తగూడెం ముద్దుబిడ్డ వర్ధిల్లి రాములు పార్టీకి చేసిన సేవలు మరువలేనివనిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోనికొత్తగూడెం గ్రామంలోసిపిఎం సీనియర్ నాయకులు వర్ధిల్లి రాములు సంతాప సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ నాడు ఈ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాటంలో కొత్తగూడెం గ్రామం నిర్వహించిన పాత్రమరవలేనిది అన్నారు.ఈ గ్రామంలో భీమిరెడ్డి రెడ్డి నరసింహారెడ్డి, మల్లు స్వరాజ్యం, మారోజు వీరన్న, భీమ్ రెడ్డి కుశలవ రెడ్డి, వర్ధిల్లిబుచ్చి రాములు లాంటి మహా నాయకులకు జన్మనిచ్చిందికొత్తగూడెం గ్రామం అన్నారు.నేటికీఆ పోరాట గుర్తులు చరిత్ర ఏ చెట్టును అడిగిన పుట్టను అడిగిన అమరవీరుల పోరాటాలు, త్యాగాలుగుర్తుకొస్తాయన్నారు. కొత్తగూడెం గ్రామంలో పార్టీ రక్షించడంలో వర్ధిల్లి రాములు నిర్వహించిన పాత్రమరువలేదు అన్నారు. ఎన్నో ఇబ్బందులు వచ్చినాకడ వరకు ఎర్రజెండాలు భుజాన వేసుకొనిగ్రామంలోరైతు, కూలీలహక్కుల కోసం అనేక ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించాలని గుర్తు చేశారు.శత్రువులకు లొంగకుండాదాడులు చేసిన ఏ మాత్రం భయపడకుండా కార్యకర్తలను కాపాడిననాయకులు వర్ధిల్లి రాములు అన్నారు.అమరవీరులు చేసిన త్యాగాలను,బలిదానాలనునేటి యువతరంఆదర్శంగా తీసుకొనిసిపిఎం పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు.సిపిఎం మండల కార్యదర్శిబుర్ర శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినఈ సభలోసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులునెమ్మాది వెంకటేశ్వర్లు,కో లిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి, పులుసు సత్యం, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎల్గూరి గోవింద్, సీనియర్ న్యాయవాది మల్లు కపోతే రెడ్డి, నల్లకుంట్ల అయోధ్య,మాజీ జడ్పిటిసిలు మూరగుండ్ల లక్ష్మయ్య, తాటి విజయమ్మ, మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, వైస్ ఎంపీపీ మట్టిపల్లి శ్రీశైలం, కన్నె వీరయ్య, దేగల జనార్ధన్, అబ్బ గాని బిక్షం, మడ్డి అంజిబాబు, కిషన్ రావు, ముత్తయ్య, పళ్ళ సుదర్శన్,విష్ణుమూర్తి,బండ మీద ఎల్లయ్య,గుడిపాటి మల్లయ్య,సోమయ్య,దేవరకొండ యాదగిరి, వర్ధిల్లు రాములు కుటుంబ సభ్యులు బంధుమిత్రులుతదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన సీఓఈ ప్రవేశ పరీక్ష

కోదాడ/నడిగూడెం, ఫిబ్రవరి4 (వాయిస్ టుడే ప్రతినిధి ) నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన సి ఓ ఈ, సి ఈ టి పరీక్ష ప్రశాంతం గా ముగిసినట్టు చీఫ్ సూపరింటెండెంట్ . ధన విజయ లక్ష్మి తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా సమన్వయ అధికారి . అరుణ కుమారి ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రం లో కల్పించిన వసతులను మరియు పరీక్షకు ఎంత మంది విద్యార్థులు హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ ను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రానికి 500 మందిని కేటాయించగా 482 మంది విద్యార్థులు హాజరయ్యారని, 18మంది గైర్ హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ ధన విజయ లక్ష్మి తెలిపారు, ఈ పరీక్ష కు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా సైదులు వ్యవహరించారు.

## భట్టి విక్రమార్కకు సి పి ఆర్ ఓగా మధుసూదన్



హైదరాబాద్ ,ఫిబ్రవరి4 (వాయిస్ టుడే ప్రతినిధి.) మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ముఖ్య సలహాదారులు మారబోయిన మధుసూదన్ , సీఎం భట్టి విక్రమార్క సి పి ఆర్ ఓగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి జర్నలిస్ట్ ఫోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు రాష్ట్ర నాయకులు, ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు.




## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సంధర్భంగా అవగాహణ సదస్సు

వరంగల్ 4 పిబ్రవరి (వాయిస్ టుడే ప్రతినిధి) గ్రేటర్ వరంగల్ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సంధర్భంగా శనివారం నాడు ఖిలా వరంగల్ ఖుషి మహల్ గ్రౌండ్ వద్ద ఆడేపు ఓవర్సీస్ కన్సల్టెన్సీ సీఈఓ ఆడేపు మధుసుధన్ అధ్వర్యంలో క్యాన్సర్ అవగాహణ సదస్సు నిర్వహణ లో భాగంగా 2%ఎ%రన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆడేపు మధుసుధన్ మాట్లాడుతూ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సంధర్భంగా అవగాహణ సదస్సు లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. క్యాన్సర్ భారిన పడకుండా ఉండాలంటే రోజూ ఆరోగ్యకరమైన ఆహారం తినడం అలవాటు చేసుకోవాలని, ప్రతి రోజూ ఓక అరగంట పాటు మెడిటేషన్, యోగ తప్పకుండా చెయడం అలవారచుకోవాలని ప్రతి రోజూ సుచి, శుభ్రత తో కూడిన ఆహారం తినాలని అన్నారు. అనంతరం 2%ఎ% రన్ లో గెలుపొందిన వారికి ఈ సందర్బంగా బహుమతులు అందజేశారు.

## మిని స్టేడియంలో ఈ నెల 6న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి రెజ్లింగ్ క్రీడా ఎంపికలు

నర్సంపేట(వాయిస్ టుడే) ఉమ్మడి వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శానబోయిన రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 6న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి జూనియర్ సబ్ జూనియర్ రెజ్లింగ్ టోర్నమెంట్ కమ్ సెలెక్షన్స్ ఉంటాయని ఇక్కడ సెలక్షన్ అయిన క్రీడాకారులు 7, 8 వ తేదీలలో జరిగే రాష్ట్రస్థాయిలో పాల్గొంటారని కావున వ్యాయామ ఉపాధ్యాయులు క్రీడాకారులు అందరు పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల ఆరో తారీఖున నర్సంపేట మినీ స్టేడియంలో హాజరు కావాలి ఇతర వివరాలకై మీరు సంప్రదించవలసిన నంబర్లు కోచ్ దేవేందర్( 7673986515) మినీ స్టేడియం కోచ్ మహేష్ (6305271260) క్రీడాకారులు తమ వెంట ఆధార్ కార్డు బోనఫైడ్ మునిసిపాలిటీ నుండి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికేట్ తీసుకొని 9 గంటలకు నర్సంపేట మినీ స్టేడియంలో హాజరు కాగలరు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి సుధాకర్ ట్రెజరర్ కందికొండ రాజు అసోసియేషన్ కోచ్ ఇటికాల దేవేందర్ స్టేడియం కోచ్ సిరపురం మహేష్ మరియు అసోసియేషన్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ టికెట్.. - తెలంగాణ ఉద్యమకారులకే ఇవ్వాలి..



వరంగల్.4 పిబ్రవరి (వాయిస్ టుడే ప్రతినిధి) ఉద్యమ కారుడు బడుగు బలహీన వర్గాల దళిత నాయకుడు బత్తుల కుమార్ కు వరంగల్ ఎంపీ అభ్యర్థిగా తమ మద్దతు ప్రకటిస్తూ 32 వ డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు అందరూ తూర్పు మాజీ శాసనసభ్యులు నరేందర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2001 నుంచి తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటు రాష్ట్ర సాధన కొరకు తనవంతు సహకారాలు అందిస్తూ ధర్నాలు రాస్తారోకోలు చేస్తూ పలు కేసులలో జైలుకు సైతం వెళ్లి మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు తో కూడా ఉద్యమ సమయంలో జైలులో ఒకే బ్యారేజ్ లో ఉన్నటువంటి ఉద్యమకారుడు బత్తుల కుమార్ కు ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని మాజీ శాసనసభ్యులు నరేందర్ రాష్ట్ర BRS పార్టీ అధిష్టానానికి తెలపాలని కోరుకుంటూ 32 వ డివిజన్ కార్యకర్తలు ముఖ్య నాయకులు మహిళ నాయకులు అయన ను అభ్యర్థించడం జరిగింది.

## ఉప్పు పద్మకు నివాళులర్పించిన పిజేప నాయకులు



సూర్యాపేట, ఫిబ్రవరి 4(వాయిస్ టుడే ప్రతినిధి) మున్నూరు కాపు ముద్దుబిడ్డ. ఉప్పు కొండలు భార్య ఉప్పు పద్మావతి అనారోగ్యానికి గురై మృతి చెందారు. ఆమె మృతి మున్నూరు కాపు సంఘానికి, కుటుంబానికి తీరని లోటని ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు ఉప్పు వీరాంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు, ఉప్పు సత్యనారాయణ, ఉప్పు బుచ్చయ్య పద్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కొండలు , బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు కన్న తండ్రీ వర్ధెల్లి బుచ్చీరాములు

### నెమ్మాది వెంకటేశ్వర్లు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు...

సూర్యాపేట : ఫిబ్రవరి 4(వాయిస్ టుడే ప్రతినిధి. ) కార్యకర్తలకు కన్న తండ్రీ లాంటి వారు వర్థెల్లి బుచ్చి రాములు అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు...ఆదివారం నాడు ఎం వి ఎన్ భవన్ లో జరిగిన బుచ్చి రాములు ఐదవ వర్థంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు... ఈ సందర్భంగా నెమ్మాది మాట్లాడుతూ బుచ్చి రాములు పేద కుటుంబంలో పుట్టి ఎర్రజెండా చేత పట్టి చిన్నతం లోనే పోరాటాలకు దగ్గరయ్యాడని ఆయన అన్నారు...సూర్యాపేట ఆఫీస్ కార్యదర్శిగా పని చేసి కొద్దీ కాలము లోనే తుంగతుర్తి,సూర్యాపేట ఉమ్మడి డివిజన్ వ్యాపితంగా కూలీ, భూమి పోరాటాలు నడిపి పేద వర్గాలకు అండగా ఉద్యమాలు నిర్మించాడని నెమ్మాది తెలిపారు. పార్టీ ఉమ్మడి జిల్లా



కార్యదర్శి వర్గ సభ్యులు గా,రాష్ట్ర కమిటి సభ్యులుగా,వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సుదీర్ఘ కాలం పని చే శాడన్నారు.....1989.బి95 వరకు సూర్యాపేట తాలూకాలో జరిగిన నిర్బంధాలు, హత్యలు దాడులు , దౌర్జన్యాలు ఎదుర్కోవడంలో కార్యకర్తలకు మనో ధైర్యం కల్పించడం లో బుచ్చి రాములు పాత్ర మర్వలేనీదన్నారు..పేద కుటుంబాల నుంచి వచ్చిన కార్యకర్తలను నాయకులుగా తయారు చేయటం లో, కుటుంబాల పట్ల శ్రద్ధ పెట్టడం లో బుచ్చిరాములు ముఖ్య పాత్ర వహించాడు అని నెమ్మాది తెలిపారు. మారుతున్న రాజకీయా పరిస్థితులు, మతోన్మాద ఉదారవాద విధానాలు ముందుకు వస్తున్న సందర్భం లో బుచ్చి రాములు లేకపోవడం పార్టీకి నష్టమని అయన అన్నారు...రానున్న రోజుల్లో కార్మిక కర్షక, ఐక్య పోరాటాలు చేసి కేంద్రము లో ఉన్న బిజేపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించిన ప్పుడే బుచ్చి రాములు ఆశయాలు సాధించిన వారౌవుతామని నెమ్మాది తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. యాదగిరి రావు , మట్టిపల్లి సైదులు పార్టీ జిల్లా కమిటి సభ్యులు ఎలుగూరి గోవింద్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం రాములు, సీఐటీయూ జిల్లా అద్యక్షుడు ఎం రాంబాబు, కిరాణా ప్యాన్స్ మర్చంట్ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి లక్ష్మీనారాయణ, వర్కింగ్ జ్నలిస్టుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు వజ్జే వీరయ్య, మామిడి సుందరయ్య తదితరులు పాల్గొన్నారు...

# కోతుల బెడదకు నివారించండి మహాప్రభో

## – భయబ్రాంతులకు గురవుతున్న మహిళలు, చిన్నారులు, వృద్ధులు



మునగాల ఫిబ్రవరి 04 (వాయిస్ టుడే ) మునగాల మండలంలోని వివిధ గ్రామాల్లో కోతుల బెడద అధికంగా ఉండటంతో పాటు మహిళలను పిల్లలను వృద్ధులను గాయపరుస్తూ వానరాలు విచ్చలవిడిగా సంచారం చేస్తూ మునగాల,నారాయణ గూడెం, కలకోవ , కృష్ణ నగర్ , తాడువాయి,ముకుందపురం ఆకుపాముల మరియు మండలం లో ఉన్న అన్ని , గ్రామాల్లో కోతులు స్వైర విహారం చేస్తూ మహిళలను పిల్లలను వృద్ధులను గాయపరుస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాయి మండల కేంద్రంలో మరియు నారాయణ గూడెం లో షాపులపై ఇండ్లపై కోతులు విభిత్సాహంగా ఇండ్లలోకి చొరబడి మహిళలను పిల్లలను వృద్ధులను గాయపరుస్తున్నాయి కోతుల భయానికి ఇంట్లో ఉండాలంటే అరచేతిలో ప్రాణం పెట్టుకొని ఉండాల్సి న పరిస్థితి ఏర్పడింది, ఇళ్లల్లోకి జ్వరపడి తినుబండారాలను చల్లా చదరు చేస్తూ అడ్డుకున్న వారిపై పడి గాయపరుస్తున్నాయి పాఠశాలలకు వెళ్లే పిల్లలపై పడి గాయపరుస్తున్నాయి ఎంత జరుగుతున్న పట్టించుకునే వారు లేకపోవడంతో కోతుల బెడదను నివారించే వారే లేరా అని గ్రామాల్లోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా సంబంధి అధికారులు పట్టించుకోని కోతుల బెడదను నివారించి తమ ప్రాణాలను కాపాడాలని గ్రామాల్లోని ప్రజలు కోరుతున్నారు...



## జాతీయ స్థాయి కరాటే యోగ ఛాంపియన్షిప్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 04 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక వైశ్య కళ్యాణ మండపంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి జ్ఞాపకార్థం కాంగ్రెస్ నాయకులు మునిమంద రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి కరాటే యోగ ఛాంపియన్ –2024 పోటీలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, కాంగ్రెస్ నాయకులు గడ్డం వంశీకృష్ణలు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ముందుగా వారికి నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ క్రీడలు ఆత్మ స్థైర్యంతో పాటు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని అన్నారు. ప్రతి విద్యార్థి యువత యోగ, కరాటే నేర్చుకోవాలని సూచించారు. మరిన్ని పోటీలలో పాల్గొని ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులు యువతకు వారు సూచించారు. అనంతరం పట్టణంలోని రెండవ గ్రౌండ్లో పెద్దపల్లి పార్లమెంట్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కూడా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మత్తమారి సూరిబాబు, మాజీ మార్కెట్ కమిటి చైర్మెన్ కార్కురి రాంచందర్, టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరీ స్వామి, కౌన్సిలర్స్ రాముల నాయక్, మాజీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు కంకటి శ్రీనివాస్, కాజీపేట మండల ప్రెసిడెంట్ రత్నం ప్రదీప్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి విరాళం అందజేత

(వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ) నవాబుపేట్ మండలం శ్యామగడ్డ తండా గ్రామం కారుకొండ వాసి పాత్లవత్ లక్ష్మణ్ నాయక్ యన్మన్ గండ్ల గ్రామం తుక్యా తాండా లో ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం కోసం 25000రూపాయలు విరాళం అందించారు ఈ కార్యక్రమం లో గుడి చేర్మెన్ వి రాంచేందర్, నాయక్. వి సంతోష్ ,నాయక్ వి శ్రీను. వి రాందాస్, వి మన్యం వి కిషన్ ఆ తండావాసులు వారికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తాలిపారు.

## బోరబండ స్వరాజ్ నగర్‌లో ఉన్న సెల్ టవర్‌ను తొలగించాలి

జూబ్లీహిల్స్ ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే) బోరబండ స్వరాజ్ నగర్ లో బిల్డింగ్ పై ఉన్న సెల్ టవర్ వలన ఆదివారం ఉదయం పెద్ద ప్రమాదం తప్పింది గతంలో కూడా సమీపంలో ఉన్న నివాసులకు అనేక రోగాలు వచ్చి చనిపోతున్నారు..అక్కడ సెల్ టవర్ పూర్తిగా తొలగించాలని పోలీసులకు జిహెచ్ఎంసి వారికి ఫిర్యాదు చేయడం జరిగింది అధికారులు నాయకులు వెంటనే చర్యలు తీసుకొని సెల్ టవర్ ను తొలగించి బస్తీ వాసులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. లేనియెడల బస్తీ మహిళలతో కలిసి భారీ నిరసన చేపడుతామని తెలిపారు.

## ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన రేచిని కాంగ్రెస్ నాయకులు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 04 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను బెల్లంపల్లిలోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ రేచిని నాయకులు కలసి, రేచిని గ్రామ పంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేయించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అసమర్థత వల్ల రేచిని గ్రామ పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదని మండిపడ్డారు. రేచిని గ్రామ పంచాయతీలోని పలు అభివృద్ధి పనులకు నిధుల కేటాయించాలని కోరడంతో ఎమ్మెల్యే వినోద్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, వెంకాగౌడ్, భాస్కర్ గౌడ్, ఆనంద్, నాగేష్, కృష్ణ, రమేష్, శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షల తేదీల మార్పు




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 04 2024 (వాయిస్ టుడే) : విద్యార్థులు మారిన తేదీలను గమనించుకోవాలి అధ్యయన కేంద్రం అధికారి డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో చదువుతున్న ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థులు ఈ నెలలో జరగబోయే 3, 5 సెమిస్టర్ల పరీక్షల తేదీలు మారాయని డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు గతంలో యూనివర్సిటీ విడుదల చేసిన పరీక్షల తేదీలను సవరించి ఇప్పుడు కొత్తగా వేరే పరీక్ష తేదీలను ఇచ్చినట్లు పేర్కొన్నారు. 5వ సెమిస్టర్ పరీక్షలు ఈనెల 26వ తేదీ నుంచి మార్చి 2వ తేదీ వరకు జరుగుతాయని 3వ సెమిస్టర్ పరీక్షలు మార్చి 5వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మార్చి 8వ తేదీన మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని సెలవు ఉంటుందని, ఆ రోజు పరీక్ష ఉండదని స్పష్టం చేశారు. విద్యార్థులు మారిన పరీక్షల తేదీలను దృష్టిలో పెట్టుకొని బాగా చదివి పరీక్షలకు సన్నద్ధమై హాజరుకావాలని ఈ సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రం అధికారి డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు.




# అన్నింటికన్నా అత్యంత విలువైన సంపద "ఆరోగ్యం"

## రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద

కుమ్రంభీం ఆసిఫాబాద్,ఫిబ్రవరి 4,వాయిస్ టుడే : మానవ జీవితంలో అన్నింటికన్నా అత్యంత విలువైన సంపద ఆరోగ్యమేనని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో దియాలిబాయి లాల్ చంద్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక చైర్మన్ దయానంద్ గౌరీ, సభ్యులు మీరా గౌరీ వారి సౌజన్యంతో మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్–హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కలెక్టరేట్ సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, ఉద్యోగుల కొరకు ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరం, మెగా న్యాయ అవగాహన సదస్సుకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తికి జిల్లా న్యాయమూర్తి ఎం. వి. రమేష్, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎస్. పి. సురేష్ కుమార్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్ ట్రేబ్రివాల్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తుకారాం లు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని, అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశ అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని, మానవ జీవితంలో అన్నింటికన్నా ఆరోగ్యమే అత్యంత విలువైన సంపద అని అన్నారు. ప్రపంచం క్యాన్సర్ ముప్పును ఎదుర్కొంటుందని, ప్రాథమిక స్థాయిలోనే నిర్ధారణ జరిగితే వెంటనే చికిత్స తీసుకొని వ్యాధిని అరికట్టవచ్చని అన్నారు. ఈ వైద్య శిబిరంలో క్యాన్సర్, కార్డియాక్ స్క్రీనింగ్, ఈ ఎన్ టి, డయాబెటిస్, దంత సమస్యలు, ఇతరత్రా వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అధికారులు, ఉద్యోగులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రతి వ్యక్తి న్యాయ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, చట్టం ముందు అందరూ సమానమైన అని అన్నారు. 1987 సంవత్సరంలో సుప్రీం కోర్టు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ప్రారంభించడం జరిగిందని, పేదలు న్యాయపరమైన సమస్యలు ఎదురైనప్పుడు తమ కేసులపై ఉచితంగా వాదించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి న్యాయ సేవలను పొందవచ్చని అన్నారు. చట్టంలోని ప్రతి అంశంపై అందరూ అవగాహన కలిగి ఉండాలని, ఇందు కొరకు మండలాలు, గ్రామాలలో న్యాయ అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మెగా వైద్య శిబిరం ద్వారా అధికారులు, ఉద్యోగులు, సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని సంయమనంతో పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో ఉద్యోగులు చేయించుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్, సిర్పూర్ జూనియర్ సివిల్ జడ్జి లు యువరాజ్, అజయ్, జిల్లా అదనపు కలెక్టర్ దాసరి వేణు, అదనపు ఎస్ పి అచ్చేశ్వరరావు, ఆసిఫాబాద్, సిర్పూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బోనగిరి సతీష్, న్యాయవాదులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా.. మనం ప్రజల పక్షం

కోదాడ ,ఫిబ్రవరి 4 (వాయిస్ టుడే ప్రతినిధి) కృష్ణా జలాల పంపిణీని కె ఆర్ ఎం బి కి అప్పగించటం కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనమని మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో మాజీ శాసనసభ్యులు, కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన కోదాడ బీ.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.... కృష్ణా జలాలపై కేంద్రం పెతనంతో ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి, పాలమూరు జిల్లాలు సాగు, తాగునీరు కోసం కేంద్రం అనుమతి కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల కృష్ణ జలాల ట్రిబ్యునల్ వివాదం ప్రధాని మోడీ తీర్చడానికి 9 ఏళ్లకు పైగా పట్టిందన్నారు. నాడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండి కృష్ణా జలాల విషయంలో ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలు తీర్చుకుంటాయని కేంద్రం తల దూర్చవద్దని కరాకండిగా మాట్లాడి పోరాడారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా కరువుతో కొట్టుమిట్టాడుతుంటే ఒక్క తడి నీరు కోసం కెసిఆర్ కోదాడ నుండి నాగార్జునసాగర్ వరకు పాదయాత్ర చేశారని కెసిఆర్ పోరాటానికి తలగ్గిన ప్రభుత్వం ఒక పంట నీరు విడుదల చేసిందని గుర్తు చేశారు తెలంగాణ హక్కుల కోసం కెసిఆర్ పోరాడుతారన్నారు. గత పది ఏళ్లలో సాగునీరు తాగునీరు తో పాటు నాణ్యమైన విద్యుత్ అందించామని తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి కష్టాలు తెస్తుందన్నారు. రాష్ట్ర రైతాంగానికి కెసిఆర్ అండగా ఉంటారన్నారు. కెసిఆర్ ఆదేశాల మేరకు ఉమ్మడి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ పనితీరు బయటపడిందని విమర్శించారు పార్టీకి ఓటు వేసిన ప్రజలు తప్పు చేశామని బాధపడుతున్నారన్నారు. అనంతరం మునగాల మండలానికి చెందిన సర్పంచులను సన్మానించారు. . ఈ సమావేశంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ , మండల పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, సొసైటీ చైర్మన్లు, గ్రామ శాఖ అధ్యక్ష ,కార్యదర్శులు, మండల కమిటీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.



## రేపటినుండి బిజెపి ఆధ్వర్యంలో గావ్ ఛలో అభియాన్

### రంగాకిరణ్ బిజెపి జిల్లా అధ్యక్షులు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఫిబ్రవరి4) భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రేపటినుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు బిజెపి జిల్లా అధ్యక్షులు కేవీ రంగా కిరణ్ తెలిపారు .ఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 5 నుండి 8 వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ పార్టీ అధ్యక్షుడు నుండి పోలింగ్ బూత్ అధ్యక్షుల వరకు ప్రతి ఒక్కరూ గ్రామాల్లో, బస్తీల్లో 24 గంటల పాటు ఉంటారని, ఆ గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలను గుర్తించడం, స్వాతంత్ర సమరయోధులను కలుసుకోవడం, సమాజంలో వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారిని ప్రత్యక్షంగా కలుసుకోవడం, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం, భవ్య రామ్ మందిర నిర్మాణం చేపట్టడం, ఆర్టికల్ 370 వంటి చారిత్రాత్మకమైన నిర్ణయాలు , అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీని మూడోసారి ఆశీర్వదించాలని ప్రజల్ని కొరడం జపుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రతి పోలింగ్ బూత్ లో 51 శాతం ఓట్లను సాధించే విధంగా ప్రతి పోలింగ్ బూత్ ను బలోపేతం చేయడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ప్రోగ్రాం కోర్డినేటర్ చిలుకురి రమేష్,జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, పసుమర్తి సతీష్,యువమోర్చా జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ కుమార్, సుజాత నగత్ మండల అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్,అలువాల సందీప్,బొమ్మినేని క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన విద్యార్థుల వసతి గృహాలను సందర్శించిన సీఐ కిరణ్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని గిరిజన విద్యార్థుల వసతి గృహాలను సీఐ కిరణ్ సందర్శించారు. హాస్టల్ విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. చెడు అలవాట్లకు, వ్యసనాలకు బానిసలై భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసుకోవద్దని ఈ సందర్భంగా సీఐ కిరణ్ విద్యార్థులకు సూచించారు. వయసు ప్రభావంతో క్షణికావేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని పేర్కొన్నారు. క్రమశిక్షణ కలిగిన జీవితాన్ని అలవర్చుకొని, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల ఆశలను ఆకాంక్షలను నిలబెట్టేలా వ్యవహరించాలని విద్యార్థులకు తెలిపారు. ధూమపానం, మద్యపానం, గంజాయి వంటి వాటికి అలవాటు కాకుండా దూరంగా ఉండాలని, గంజాయి లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కంటబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



వాయిస్ టుడే
హైదరాబాద్
సోమవారం, 5 ఫిబ్రవరి, 2024



## కాపుల్లో రాజకీయ చైతన్యం రావాలి

**మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల శ్రీనివాస్**

**– ఉద్యోగుల, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం 2024 డైరీ ఆవిష్కరణ**

ఖమ్మం, ఫిబ్రవరి 4 : మున్నూరుకాపుల్లో పూర్తిస్థాయి రాజకీయ చైతన్యం రావాలని మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బాల శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఎంబీ గార్డెన్స్ నందు ఆదివారం మున్నూరుకాపు ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దబోయిన నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర, జిల్లా కమిటీ సంఘ ప్రతినిధుల ఆధ్వర్యంలో 2024 డైరీని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘ అధ్యక్షులు డాక్టర్ బాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలోని కాపులు ఎంతో చైతన్యవంతులని, వారి ప్రేరణ ఇతర జిల్లాల వారు అనుసరించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమలో ఉద్యోగుల సంఘ సభ్యులు సోమయ్య, రాకం శ్యామ్ బాబు, అచ్యుత్, మురళి, కాపు సంఘ సభ్యులు మేకల బిక్షమయ్య, ఆకుల గాంధీ, శెట్టి రంగారావు, పొన్నం వెంకటేశ్వర్లు, ఆర్జేసి విద్యాసంస్థల చైర్మన్ ఆర్జేసి కృష్ణ, రంగా నాగేశ్వరావు, శ్రీశైలం, వాకా చంద్రశేఖర్, మహిళా ప్రతినిధులు లక్ష్మి భవాని, జయమ్మ, ఝాన్సీ, తేజస్విని, మల్లేశ్వరి, ఉష తదితరులు పాల్గొన్నారు.



## పద్మశాలి సంక్షేమ సంఘ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

ఫిబ్రవరి 4 రామకృష్ణాపూర్ వాయిస్ టుడేబీ 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ ఆత్మీయ సమ్మేళన మహోత్సవం ఆదివారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దె రాగడి ఏం.ఆర్ గార్డెన్ లో అధ్యక్షుడు వనం సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు వన సత్యనారాయణ మాట్లాడుతూ... సంఘానికి కావలసిన భవన నిర్మాణానికి ఆలయ నిర్మాణానికి స్థలం కావాలని ఆ స్థలం మంజూరయ్యే విధంగా చేయాలని అదేవిధంగా కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం సి డి పి ఫండ్ నుండి నిధులు కేటాయించాలని విగ్రహం ఏర్పాటు చేయాలని మంచిర్యాల జిల్లాకు కొండ లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టాలని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నీ వాసిరెడ్డి సీతారామయ్యను కోరడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి పద్మశాలి సంఘ భవన నిర్మాణానికి కావలసినటువంటి స్థలం ఇతర అంశాలు గాని ఏ సమస్యలున్న మా వంతు కృషి చేస్తామని ముఖ్యమంత్రి తో మాట్లాడి సఫలిగృతమయ్యే విధంగా చూస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డం వంశీ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు గాదాసు బాబు, గౌరవ అధ్యక్షులు గడ్డం సుధాకర్, జిల్లా కార్యదర్శి వేముల వీరస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూర సారంగపాణి, స్టీరింగ్ కమిటీ అధ్యక్షులు బొద్దులమల్లేష్, మిట్టపల్లి శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు తిరుపతి, ఉపాధ్యక్షులు మెరుగు రాజేశం, ఆడెపు కృష్ణకుమార్, అక్క పెల్లి సమ్మయ్య, జాయింట్ సెక్రటరీ వేముల అశోక్, బండారి రవీందర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొండ కుమార్, మెరుగు రమేష్, శివ ప్రసాద్, రామకృష్ణాపూర్ ఎస్ బి ఐ బ్రాంచ్ మేనేజర్ ఎనుగందుల శ్రీనివాస్, పరికిపండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ఉండాలి

**విజయవంతంగా 259వ వారం జ్ఞానమాల కార్యక్రమం.**

**పార్లమెంట్ ఎన్నికలలో బహుజనులకు ప్రాధాన్యం ఇవ్వాలి.**

**నత్తి మైసయ్య,అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.**



బోడుప్పల్,పిబ్రవరి 04 (వాయిస్ టుడే) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించే కార్యక్రమం ప్రతి ఆదివారం ఘనంగా నిర్వహించడం జరుగుతుంది.ఈ ఆదివారంతో జ్ఞానమాల కార్యక్రమం 259 ఆదివారాలు విజయవంతంగా పూర్తి చేసుకుంది.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రజాస్వామ్యం గల ఏకైక దేశం భారతదేశం అని, అలాంటి భారతదేశానికి తన జీవితాన్నే ధారపోసి పోసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచంలోనే అత్యున్నతమైన రాజ్యాంగాన్ని నిర్మించి భారత దేశ పౌరులకు అందించాడని, అలాంటి మహానుభావుడు ఆశయాలు, ఆకాంక్షల కోసం ప్రతిభారత పౌరుడు కృషి చేయాలని,ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని చదవాలని,ప్రతి ఇంట్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నత్తి మైసయ్య అన్నారు. అదేవిధంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలు దళిత బహుజనులకు ప్రాధాన్యత కల్పిస్తూ అధిక పార్లమెంట్ సీట్లు కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలకు నత్తి మైసయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బుగ్గ మైసయ్య,మధుసూదనాచారి, అంజయ్య,నత్తి విజయ్,ఈతకోట గోపాలకృష్ణ,బండారి సాయి, వై శీను, కంచి సతీష్,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులను ప్రోత్సహించి ఆర్థికంగా చేయూతనిద్దాం

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



కుమ్రంభీం ఆసిఫాబాద్,ఫిబ్రవరి 4,వాయిస్ టుడే : చిరు వ్యాపారుల వద్ద కొనుగోలు చేసి ప్రోత్సహించడం ద్వారా ఆర్థికంగా చేయూతనిద్దామని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కోట్నాక భీమ్ రావు పిల్లల ఉద్యానవనంలో ప్రతి ఆదివారం పార్కును సందర్శించే వారికి అల్పాహారం, తినుబండారాల విక్రయ కేంద్రాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్త, జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఆదివారం పిల్లల ఉద్యానవనమునకు కుటుంబ సభ్యులతో సందర్శనకు వచ్చేవారు బయట నుండి తినుబండారాలు కొనుగోలు చేయకుండా పార్కులోని ఏర్పాటు చేసిన చిరు వ్యాపారులు విక్రయించే కేంద్రాల వద్ద కొనుగోలు చేసి వారికి ఆర్థికంగా తోడ్పాటు అందించాలని అన్నారు. తద్వారా చిరు వ్యాపారులను ప్రోత్సహించి ఉపాధి కల్పించినట్టు అవుతుందని తెలిపారు. విక్రయ కేంద్రాలలో చూడ, దయివడ, బెల్లం గులాబి పూలు, తోటకూర గారెలు, ఎగ్ లెస్ కేకులు, చకోడీలు, ఖారా, బిస్కెట్లు, చిరుధాన్యాలతో తయారుచేసిన తినుబండారాలు, చిప్స్, గప్చుప్ ఇతర తిను పదార్థాలు లభిస్తాయని, సందర్శకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చిరు వ్యాపారులను ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ తహసిల్దార్ రమేష్, మున్సిపల్ సిబ్బంది, చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసం మనోధైర్యం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయి

**భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- మానసిక ఉల్లాసం మనోధైర్యం కోసం క్రీడలు ఎంతో దోహదపడతాయని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈనెల 10న జరగబోయే తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ లో పాల్గొనే యాదాద్రి భువనగిరి జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ క్రీడాకారుల పోటీలను ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జిల్లా అధ్యక్షులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి పోటీలను జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడా నైపుణ్యతను పెంపొందించుకుని జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తేవాలని, అందుకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జిల్లా కేంద్రంలో క్రీడాకారుల కొరకు అత్యధిక సౌకర్యాలతో స్టేడియం ఏర్పాటు కోసం మంత్రి మొదటి సంతకం స్టేడియం ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించారన్నారు. క్రీడల అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి క్రీడలను అభివృద్ధి చేస్తామని తెలియజేశారు క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో పథకాలు సాధించాలని ఆకాంక్షించారు ఇక్కడ ఎంపికకాబడిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో విజయం సాధించి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు తదుపరి అండర్ 08,10,12,14, 16 సంవత్సరాల బాలబాలికలకు వేరువేరుగా 60మీ. 100మీ. 300మీ. 400మీ. 600మీ. 2000మీ. లాంగ్ జంప్, షాట్ పుట్ నందు బాల బాలికల విభాగాల్లో పోటీలు నిర్వహించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన క్రీడాకారులకి మెడల్స్ మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. అంతేకాకుండా ఉత్తమ ప్రతిభ కనబరిచిన అథ్లెట్స్ ను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు.

## అపరిచితుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**హుస్నాబాద్ సిఐ ఎర్రల కిరణ్ ....**



హుస్నాబాద్ సర్కిల్ పరిధిలోని హుస్నాబాద్ ,కోహెడ మరియు అక్కన్నపేట్ మండలాలలోని ప్రజలు అపరిచిత వ్యక్తుల కదలికల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిఐ కిరణ్ సూచించారు ... ఎవరైనా అపరిచితులు,అనుమానాస్పదంగా కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు ...దొంగతనాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ,ముఖ్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు ...పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచామని ,అనుమానితులను ఆధునిక టెక్నాలజీ పాపిలాన్ సాఫ్ట్వేర్ సహాయంతో తనిఖీ చేస్తున్నామని ,పగలు మరియు రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ విస్తృతం చేసినట్లు తెలిపారు ...ప్రజలు పోలీసులకు సహకరించాలని తెలిపారు .

## బీఆర్ఎస్ శకం ముగిసింది: కె.లక్ష్మణ్

హైదరాబాద్, ఫిబ్రవరి 4 : తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని, రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ పదికి తక్కువ కాకుండా సీట్లు, 35 శాతం ఓట్లు సాధించడం ఖాయమని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు. బీజేపీని నిలువరించేందుకే బీఆర్ఎసను బతికించే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని, ఆ రెండు పార్టీలు తోడుదొంగలేనని అన్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూలును సాకుగా చూపించి ఆరు గ్యారంటీల అమలును వాయిదా వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని లక్ష్మణ్ ఆరోపించారు. ఇండియా కూటమికి ఎజెండా లేదని, నాయకుడు ఎవరో తేల్చుకోలేక విపక్షాలు సతమతమవుతున్నాయని, దేశంలోని ప్రాంతీయపార్టీలు, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఒక్కటై పోటీచేసినా బీజేపీని ఓడించలేవని తెలిపారు.

# మహిళా సాధికారత కేవలం బిజెపితోనే సాధ్యం: అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




ఇందూర్ పాటిదార్ భవన్ లో మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శక్తి వందన్ అభియాన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు స్త్రీ జాతి స్వేచ్ఛ,సమానత్వం వారి హక్కుల కోసం మహిళా సాధికారత కోసం అనాది కాలం నుండి ఎన్నో ఉద్యమాలు, అణచివేతలు చూస్తూ వస్తున్నాం అని మహిళా సాధికారత అంటే ఒక రోజు మహిళా దినోత్సవం అని పెట్టి ఆ రోజు వారిని గౌరవించి తరువాత వంటిల్లుకు పరిమితం చేయడం కాదని నిజమైన మహిళా సాధికారత అంటే స్త్రీ లు తమ హక్కులను, బాధ్యతలను తెలుసుకొని తనకున్న శక్తి ముక్తులను సమగ్రంగా ఆవిష్కరించుకొని అందిన అన్ని అవకాశాలను వినియోగించుకొని తనకు తన కుటుంబానికి, సమాజానికి, దేశానికి, ప్రపంచానికి ఉపయోగపడటమే నిజమైన మహిళా సాధికారత అని అందులోనే భాగంగా విద్య, ఉపాధి,వైద్య కళ, సాహిత్య, క్రీడా, రాజకీయ ఇలా అన్ని రంగాలలో పురుషులతో పాటు సమాన అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వలపై ఉంటుందని స్త్రీ లను గౌరవించే ఏకైక దేశం మన భారత దేశం అని ఈ దేశాన్ని కూడా అమ్మతో పోల్చుకొని భారత మాతగా పిలుచుకుంటాం అని అలాంటి స్త్రీ ల ఆత్మగౌరవం కోసం, వాళ్ళ స్వేచ్ఛ,హక్కులను కాపాడటం కోసం, మహిళా సాధికారత కోసం బిజెపి పార్టీ పని చేస్తుందని, బిజెపి మోడీ పరిపాలన వచ్చాక దేశంలో అనేక మార్పులు మనం చూస్తున్నాం బిజెపి పార్టీ మహిళకు పెద్ద పీట వేసిందని రాబోయే 2029 నాటికీ దేశంలో కాదు ప్రపంచంలో భారత దేశ మహిళలు బలమైన నారి శక్తిగా రూపొందుతారని, అందులోనే భాగంగా ఒక గిరిజన మహిళ ద్రౌపతి ముర్మ్ ని రాష్ట్రపతి చేసిన ఘనత బిజెపి పార్టీదని,మహిళల సాధికారత లో భాగంగా చట్టసభల్లో కూడా వారికీ సమాన అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మహిళా రిజర్వేషన్ బిల్ తీసుకురావడం జరిగిందని నరేంద్ర మోడీ నాయకత్వంలో నారి శక్తి వందన్ అనే పేరుతో ఈ బిల్ ఆమోదం పొందిందని, ఈ ఘనత బిజెపి పార్టీ నరేంద్ర మోడీ కె దక్కుతుందని ఈ కార్యక్రమంలో తెలంగాణ శక్తి అభియాన్ ఇంచార్జ్ ఆకుల విజయ, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, మహిళా మోర్చా పార్లమెంట్ ఇంచార్జ్ స్రవంతి రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ మహిళా శక్తి వందన్ అభియాన్ కో కన్వీనర్ %ణ=% భోగ శ్రావణి,అధ్యక్షురాలు ప్రవళిక, పల్లె గంగారెడ్డి, ప్రభారీ వెంకటరమణి, పెద్దోళ్ళ గంగారెడ్డి, నాగోళ్ళ లక్ష్మీనారాయణ,కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నంది అవార్డులకు గద్దర్ పేరు.. ఆ నిర్ణయం సముచితమే: చిరంజీవి



నంది అవార్డులకు ప్రజా గాయకుడు గద్దర్ పేరు పెట్టాలనే తెలంగాణ ప్రభుత్వ నిర్ణయం సముచితమైందని ప్రముఖ సినీ నటుడు చిరంజీవి అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన మంత్రివర్గ సహచరులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. పద్మ అవార్డులకు ఎంపికైన తెలుగు వారిని రాష్ట్ర ప్రభుత్వం సత్కరించింది. హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో ఈ కార్యక్రమం జరిగింది. పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన చిరంజీవి, మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడుతో పాటు పద్మశ్రీ అవార్డులు అందుకోనున్న వారిని సీఎం, మంత్రులు సత్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడారు.

"పద్మవిభూషణ్ పురస్కారం వచ్చాక వివిధ వర్గాలకు చెందిన ప్రముఖులు, అభిమానులు ప్రశంసలు కురిపిస్తుంటే చాలా ఆనందంగా ఉంది. ప్రతి ఒక్కరూ మనసారా ఆశీర్వదిస్తుంటే ఈ జన్మకిది చాలు అనిపిస్తోంది. మా అమ్మానాన్నల పుణ్యఫలం నాకు సంక్రమించింది. ప్రభుత్వం వెంటనే స్పందించి పద్మ అవార్డులకు ఎంపికైన వారిని సన్మానించాలనే ఆలోచన చేయడం బహుశా ఇదే మొదటిసారి. ఇందుకు సీఎం, మంత్రులకు ధన్యవాదాలు. దీంతో కళలు, కళాకారులకు ప్రోత్సాహం అందించినట్లవుతుంది.

### వెంకయ్య వాగ్ధాటికి పెద్ద ఫ్యాన్‌ను..

నంది అవార్డులు గత చరిత్రలా అయిపోయాయి. వాటిని త్వరలో ఇస్తామని సీఎం ప్రకటించడం ఆనందదాయకం. ఆ అవార్డులకు గద్దర్ పేరు పెట్టాలనే నిర్ణయం ఎంతో సంతోషకరం. కళాకారులకు అవార్డులు ఇస్తే ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రాజకీయాల్లో వెంకయ్యనాయుడు నిజమైన రాజనీతిజ్ఞుడు. వాజ్‌పేయీ అంతటి హుందాతనం ఆయనలో ఉంది. వెంకయ్య వాగ్ధాటికి నేను పెద్ద ఫ్యాన్‌ను. చిన్నతనం నుంచి ఆయన మాకు స్ఫూర్తి. రాజకీయాల్లో రానురాను దుర్భాషలు ఎక్కువైపోతున్నాయి. నోరుజారి వ్యక్తిగత విమర్శలు చేసేవాళ్లకి బుద్ధి చెప్పే శక్తి ప్రజలకే ఉంది" అని చిరంజీవి అన్నారు.



## ప్రేక్షక దేవరుల ముందుకు వచ్చేది ఎప్పుడు?

ఏప్రిల్ 5 విడుదల" అంటూ "దేవర' టీమ్ ప్రకటించింది. అంటే కరెక్ట్‌గా ఇంకో రెండు నెలలు మాత్రమే ఉంది. ఇప్పటివరకు ప్రమోషన్స్ ఊపందుకోలేదు. ఒక్క పాట కూడా విడుదల చెయ్యలేదు. ఈ నేపథ్యంలో దేవర వాయిదా పడే అవకాశం ఉందనే ఊహాగానాలు పందుకుంటున్నాయి. కొరటాల దర్శకత్వంలో జాన్వి కపూర్, సైఫ్ అలీ ఖాన్, రమ్యకృష్ణ ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రం రెండు భాగాలుగా రానుంది!!



## 31 లోనూ 21 ఏళ్ల బ్యూటీలాగే పాయల్ మెరుపులు!

'ఆర్ ఎక్స్ 100' విజయంతో మెరుపులా దూసుకొచ్చిన పాయల్ రాజ్ పుత్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు తొలి సినిమాతోనే కుర్రాళ్ల మనసులు దొచింది. కానీ అటుపై నటించిన సినిమాలేవి పాయల్ ని స్టార్ గా నిలబెట్టలేకపోయాయి. చేసిన ప్రయత్నాల్ని విఫలమయ్యాయి. చివరికి పక్క భాషల్లో సైతం అదృష్టాన్ని పరీక్షించుకుంది. అక్కడా అదే పరిస్థితి. ఒకటి రెండు సినిమాలతోనే నిష్క్రమించాల్సిన పరిస్థితి. దీంతో లాభం లేదనుకున్న అమ్మడు మళ్లీ హైదబాద్ కి కంబ్యాక్ అయింది. ఇక్కడ నుంచే పనులన్నీ మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే అవకాశాలు ఉంటే తనకివ్వమని అడిగింది. 'మంగళవారం' చిత్రంలో కూడా అజయ్ భూపతి అలాగే అవకాశం కల్పించాడు. 21 ఏళ్లకే మోడలింగ్ లోకి వచ్చిందిట. ఇదే నా తొలి ఫోటో షూట్ అంటూ సిగ్గుపడిపోయింది. ఓ మ్యాగజైన్ కోసం పాయల్ ఈ షూట్లో పాల్గొన్నట్లు తెలిపింది. ఆరేంజ్ అండ్ క్రీమ్ కలర్ కాంబినేషన్ డిజైన్ దుస్తుల్లో కనిపిస్తుంది. అయితే పాయల్ అందం విషయంలో పెద్ద మార్పులేమి కనిపించలేదు. అప్పుడెలా ఉందో? ఇప్పటికీ అలాగే ఉంది.



## అవుట్‌పుట్ అదిరింది.. మీ స్పందన కోసం వేచి చూస్తున్నా: రవితేజ

రవితేజ హీరోగా దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన సినిమా 'ఈగల్'. అనుపమ పరమేశ్వరన్, కావ్యా థాపర్ హీరోయిన్లు. నవదీప్, అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రలు పోషించారు. ఫిబ్రవరి 9న సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఆదివారం రాత్రి నిర్వహించారు. దర్శకులు అనుదీప్ కె.వి, శ్రీరామ్ ఆదిత్య, వంశీ ముఖ్య అతిథులుగా పాల్గొని, సినిమా మంచి విజయం అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుకనుద్దేశించి రవితేజ మాట్లాడుతూ.. "అనుపమ, కావ్య.. ఇలా వీళ్లందరితో కలిసి నటించడం ఇదే తొలిసారి. అనుపమ పాత్రే ఈ సినిమా కథను నడిపిస్తుంది. నవదీప్‌కు బలమైన క్యారెక్టర్ దక్కాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. ఈ సినిమాతో ఆ లోటు తీరింది. అతడికి మంచి గుర్తింపు తీసుకొస్తుందని నమ్ముతున్నా. ఎవరూ ఊహించలేని విధంగా డైలాగ్స్ చెప్పాడు. ఇద్దరం కలిసి మళ్లీ ఓ కామెడీ సినిమాలో నటించాలనుకుంటున్నాం. 'ఈగల్' సినిమా ఔట్‌పుట్ అదిరింది. మీ (ప్రేక్షకులు) స్పందన కోసం వేచి చూస్తున్నా. కార్తీక్ స్పష్టత కలిగిన దర్శకుడు. ఆ అంశం నన్ను ఆకట్టుకుంది. అతడు మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నా" అని అన్నారు.

"పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నేను నటించిన రెండో చిత్రమిది. ఈ సినిమా దర్శకుడిని నేను అన్నయ్య అని పిలుస్తా. నాకు మంచి పాత్ర ఇచ్చాడు. ఈ చిత్రంలో రవితేజగారు చాలా అందంగా కనిపిస్తారు. ఆయనతో కలిసి మరిన్ని సినిమాల్లో నటించాలనుంది" అని అనుపమ అభిప్రాయం వ్యక్తం చేశారు. "ఇలాంటి చిత్రంలో భాగమైనందుకు సంతోషంగా ఉంది. అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థ్యాంక్స్" అని కావ్యా థాపర్ పేర్కొన్నారు.



## అయ్యో పాపం సుడిగాలి సుధీరు

ప్రముఖ హాస్యనటుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్ (G.O.A.T - GreatestOfAllTimes) అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి పాగల్ ఫేమ్ నరేష్ కుప్పిలి దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుపుకుంటోంది. కాగా ఈచిత్రం నుంచి "అయ్యో పాపం సారూ.." అనే లిరికల్ వీడియోను శనివారం విడుదల చేసింది చిత్రయూనిట్. సురేష్ బనిశెట్టి సాహిత్యం సమకూర్చిన ఈ పాటకు లియోన్ జేమ్స్ సంగీతాన్ని అందించారు!!



## చిరంజీవి ఇంట శివ రాజ్‌కుమార్.. ఆ ఫొటో ఫ్రేమ్ వైరల్

కన్నడ ప్రముఖ నటుడు శివ రాజ్‌కుమార్.. చిరంజీవి ఇంట సందడి చేశారు. కేంద్రం చిరుకి పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించిన నేపథ్యంలో కంగ్రాట్స్ చెప్పేందుకు బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వచ్చారు. పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరువురు కాసేపు ముచ్చటించారు. సంబంధిత ఫొటోలను చిరంజీవి సోషల్ మీడియా వేదికగా పంచుకుంటూ.. "డియర్ శివ రాజ్‌కుమార్.. నన్ను అభినందించేందుకు మీరు బెంగళూరు నుంచి రావడం హృదయాన్ని హత్తుకుంది" అని పేర్కొన్నారు. ఆయనతో కలిసి భోజనం చేయడం, లెజండరీ నటుడు రాజ్‌కుమార్ (శివ రాజ్‌కుమార్ తండ్రి)తో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆ ఫొటోలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించగా వాటిలో కనిపించే ఓ ఫొటో ఫ్రేమ్ చక్కర్లు కొడుతోంది. అదేంటంటే?

ఈ ఫొటో బ్యాక్‌గ్రౌండ్ గమనించారా? చిరు అందుకున్న 'నంది'సహా పలు అవార్డులతోపాటు తనయుడు, హీరో రామ్ చరణ్‌తో కలిసి దిగిన ఫొటో ఫ్రేమ్ మిమ్మల్ని ఆకర్షిస్తోందా?. దీనిపైనే ఫోకస్ పెట్టిన అభిమానులు 'ఫ్రేమ్ అదుర్స్' అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## అభినవ్ గోమటంలో ఇన్ని షేడ్స్ ఉన్నాయా?

తన కామెడి సీన్స్ తో ప్రేక్షకుల్ని ఎంతగానో అలరిస్తున్నాడు అభినవ్ గోమటం. తనకంటూ కామెడి పరంగా ఒక యునిక్ బేస్ ని "ఈ నగరానికి ఏమైంది" సినిమా ద్వారా క్రియేట్ చేసుకున్నాడు, ఆ తరువాత "మీకు మాత్రం చెప్తాను" సినిమాలో కూడా తనదైన మార్క్ క్రియేట్ చేసుకున్నాడు, OTTలో రిలీజ్ అయిన "సేవ్ ది టైగర్స్" వెబ్ సిరీస్‌లో కూడా తన సత్తాను చాటుకున్నాడు. ప్రస్తుతం "మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా" అనే రొమాంటిక్ కామెడీ చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు హీరోగా రానున్నాడు, ఈ చిత్రంలోని మొదటి పాట రిలీజ్ అయింది.

"హలో అమ్మాయి" అనే ఈ పాటకు కిట్టు విస్సా ప్రగడ లిరిక్స్ రాశారు. టి సంజీవ్ మ్యూజిక్ అందించారు, సిద్ శ్రీరామ్ గానం చేశారు. ఈ చిత్రానికి హీరోయిన్ వైశాలి రాజ్. కాసుల క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ పై తిరుపతిరావు డైరెక్షన్ లో భవాని కాసుల, అరీం రెడ్డి అండ్ ప్రశాంతి వి ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఫిబ్రవరి 23న రిలీజ్ చేయబోతున్నారు!!



## అలా మొదలై.. ప్రభాస్‌తో సినిమా చేయడం అచీవ్‌మెంట్: మారుతి



అగ్ర హీరో ప్రభాస్‌తో తాను సినిమా చేయడం అచీవ్‌మెంట్ అని దర్శకుడు మారుతి పేర్కొన్నారు. కెరీర్ ప్రారంభమైన రోజుల్ని గుర్తుచేసుకుంటూ అలా వ్యాఖ్యానించారు. 'ట్రూ లవర్' సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. "'ట్రూ లవర్' సినిమా.. నేను తెరకెక్కించిన 'ఈ రోజుల్లో' జ్ఞాపకాల్లోకి తీసుకెళ్లింది. తక్కువ బడ్జెట్‌తో నేను ఆ చిత్రాన్ని తెరకెక్కించా. తర్వాత 'బస్‌స్టాప్' తదితర సినిమాలు తీశా. అలా నెమ్మదిగా ప్రారంభమైన నా ప్రయాణం ఇప్పుడు ప్రభాస్‌గారి వరకు వచ్చింది. అందుకు చాలా ఆనందంగా ఉంది. 'రాజా సాబ్' గురించి మాటల్లో చెప్పలేను. చేతల్లో చూపిస్తా. ఈ చిత్రానికి సంబంధించి నెలకో అప్‌డేట్ ఉంటుందని ఇటీవల చెప్పాం. ఆ మేరకు ఏదో ఒకటి ఇస్తే 'ఇది కూడా అప్‌డేటేనా?' అని మళ్లీ మీరే అంటారు. అందుకే మంచి సర్‌ప్రైజ్ కోసం వేచి చూడండి. ప్రేమలో విఫలమైన అబ్బాయి బాధ ఎలా ఉంటుందో 'ట్రూ లవర్'లో చూపించబోతున్నారు. దర్శకుడు ఆరేళ్లు కష్టపడి ఈ కథను రాశారట. ఇలాంటి మంచి కథలను అందించేందుకు నన్ను, నిర్మాత ఎస్.కె.ఎన్‌ను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నా" అని అన్నారు.



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసిన మంచు విష్ణు

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను టాలీవుడ్ ప్రముఖ నటుడు, మా అధ్యక్షుడు మంచు విష్ణుతో పాటు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని ప్రజా భవన్ చేరుకున్న మంచు విష్ణు భట్టి విక్రమార్క పుష్పగుచ్ఛం ఇచ్చి తెలంగాణ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

ఇక ఈ భేటీలో తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించిన పలు సమస్యలు గురించి చర్చించారు. అనంతరం భట్టిని మంచు విష్ణు సన్మానించారు. ఇక ఈ భేటీలో మంచు విష్ణుతో పాటు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు నటులు రఘుబాబు, శివ బాలాజీ కూడా పాల్గొన్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.